www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 69   శుక్రవారం, జూలై 24, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,జూలై 23 :** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందిం చారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా మిగతా 2లో.

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన



**న్యూఢిల్లీ,జూలై 23 :** నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మిగతా 2లో.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా

టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు

కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు




**న్యూఢిల్లీ,జూలై 23 :** జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య మిగతా 2లో.

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- దబిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 23 :** గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే మిగతా 2లో.



## పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

**న్యూఢిల్లీ,జూలై 23 :** పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత మిగతా 2లో.

## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

- అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష
- కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన



**సిద్దిపేట,జూలై 23 :** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో.

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

- నాణ్యతలో రాజీపడకుండా సరఫరా
- క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్‌జూలై 23 :** యూనిఫాంలు పంపిణీ చేసిన తర్వాత వాటి నాణ్యత, సైజు ఇతర అంశాలపై ప్రతి విద్యార్థి నుంచి వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ (ఫీడ్ బ్యాక్) తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా వచ్చే ఏడాది పంపిణీ, వాటి రంగులు ఇతర అంశాలపై నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు యూనిఫాంల అందజేతపై మిగతా 2లో.




## గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

- క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ హెచ్చరిక

**హైదరాబాద్,జూలై 23 :** 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామి సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన మిగతా 2లో.




## పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

- మారుతున్న కాలానుగుణంగా విధానాలు మార్చుకోవాలి
- ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

**అమరావతి,జూలై 23 :** ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు వ్యవస్థ మరింత ఆధునికంగా మారాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ పోలీస్ రిట్రీట్-2026 ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్‌కు హాజరైన సీఎం చంద్రబాబు, మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసులు కూడా తమ విధానాలను మార్చుకోవాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం నేరాల తీరు పూర్తిగా మారిపోయిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కొందరు సమాజంలో అశాంతిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వాటిపై పోలీసులు అప్రమత్తంగా ఉండి వేగంగా స్పందించాలని మిగతా 2లో.

## మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా..?

- పేదలకు ఇళ్లు కడితే... ఎందుకంత కడుపుమంట?
- పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే... విష ప్రచారమా?
- కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?
- రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బిఆర్ఎస్
- ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్,జూలై 23 :** హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆర్ఎస్ నాయకత్వం తీవ్ర అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా మిగతా 2లో.

# కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహీన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు.

పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

(మొదటి పేజీ తరువాయి)

నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్‌ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్‌ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్‌ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్‌ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు.

# ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ఎ÷-లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు తవ్వే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పశుగ్రాసం, చెరువుల్లో నీటి నిల్వలు, ఇతర అత్యవసర చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ పెంపునకు ఇంకుడు గుంతల తవ్వకం, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాలని సమావేశంలో నిర్ణయించారు.

# మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా..?

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మీసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్ధిపొందాలని బీఆర్‌ఎస్ ప్రయత్నిస్తోంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలను నెరవేర్చలేక పోయింది. నగరంలోనే పుట్టి పెరిగి అక్కడే జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నగర నడిబొడ్డులో సొంతింటిని సమకూర్చ వలసిన బాధ్యతను విస్మరించి, వారిని నగరానికి దూరంగా నెట్టివేసింది. ఉద్యోగా లు, ఉపాధి, పిల్లల చదువులు, వైద్య సౌకర్యాలకు దూరంగా 30?40 కిలోమీటర్ల దూరంలో కనీస వసతులు కల్పించకుండా అరకొరగా ఇళ్లను నిర్మించి అదే పేదల సంక్షేమమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

మార్కెట్ విలువ తొలి విడతలో ప్రారం భించనున్న 16 నియోజకవర్గాలలో రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందన్నారు.

క్యూర్ పరిధిలో తొలి విడతగా ప్రయోగాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లలో యాజమాన్య హక్కుల రిజర్వేషన్‌కు సంబంధించి ఎస్సీలకు 14 శాతం, ఎస్టీలకు 5శాతం, బిసీలకు 16 శాతం, దివ్యాంగులకు 5 శాతం , ప్రభుత్వ అవుట్ సోర్సింగ్, 4వ తరగతి ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు 10 శాతం చొప్పున మొత్తం 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాం.

ఈ 50 శాతం రిజర్వేషన్లలో కూడా 30 శాతం మహిళలకే కేటాయిస్తున్నాం. మిగిలిన 50 శాతం వాటా జనరల్ కేటగిరీలో కేటాయిస్తాం. పేద మధ్యతరగతి ప్రజల మీద బిఆర్‌ఎస్‌కు... ఆ పార్టీ లోని దొరలకు ఏ మాత్రం అభిమానం, ప్రేమ ఉంటే విష ప్రచారాన్ని మానుకుంటారని ఆశిస్తున్నాను. ఈ విష ప్రచారాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తే జూబ్లీ హిల్స్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో పట్టిన గతే రాష్ట్ర వ్యాప్తంగా పడుతుందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

# యువత గొంతు నొక్కితే పతనం తప్పదు

## - బిజెపికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్,జూలై 23 :** యువత గొంతు నొక్కితే బీజేపీ రాజకీయ పతనం తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని భయపెట్టలేరని.. రాజ్యాంగాన్ని అణచలేరన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్బంధాలు సరికాదని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతకు లాఠీలు, కేసులే బీజేపీ సమాధానమన మంటూ విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కే అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు.యువత భవిష్యత్తుపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. విద్యార్థుల మధ్య నిలిచిన రాహుల్ గాంధీ నిజమైన ప్రజానాయకుడన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వానికే దేశం మద్దతిస్తుందని తెలిపారు. భయపెట్టి ప్రజల స్వరాన్ని శాశ్వతంగా అణచలేరని అన్నారు. విద్యార్థుల కలలను సంకెళ్లతో బంధించలేరని స్పష్టం చేశారు. యువత ఆశయాలను జైళ్ల గోడల మధ్య నిర్బంధించలేరన్నారు. రాజ్యాంగాన్ని ఎవరూ ఓడించలేరని.. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ చారిత్రక బాధ్యత అని వెల్లడించారు. 'యువత విద్వేషం కాదు... విశ్వాసం కోరుకుంటోంది. అహంకారం కాదు... జవాబుదారీతనం కోరుకుంటోంది. ప్రచారం కాదు... పారదర్శక పాలననే యువత కోరుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు.2029 ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణకు కీలకమని ఉత్తమ్ వెల్లడించారు.

# గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

# పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

(మొదటి పేజీ తరువాయి)

చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు!

పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్-పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

# పార్లమెంటులో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

# విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల లు, వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందజేసే యూనిఫాంల నాణ్యతలో రాజీపడబోమని సీఎం తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నాటికి పిల్లలందరికీ యూనిఫాం అందజేయాల్సినదేనని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే సహించనని సీఎం హెచ్చరించారు. మహిళా సంఘాలు కుట్టు పని వేగవంతం చేసేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్యకు సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు యూనిఫాంల అందజేతలో అడ్డగోలుగా వ్యవహరించారని సీఎం విమర్శించారు. తాము వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని, నాణ్యమైన యూనిఫాంలు అందిస్తామని తెలిపారు. పేద పిల్లల కోసం పని చేస్తున్నామని అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వచ్చే సంవత్సరం జూన్ 2వ తేదీ నాటికే విద్యార్థులకు యూనిఫాం అందేలా కార్యాచరణ రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆయా శాఖల అధికారులు బాల మాయా దేవి, షఫీ ఉల్లా, విజయేంద్ర బోయి, దివ్య పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలని, సాంకేతికతను మరింత సమర్థంగా వినియోగించాలని చంద్రబాబు సూచించారు. 'ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్' విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా పోలీసింగ్ ఉండాలని చెప్పారు. నేరాలను అరికట్టడమే కాకుండా, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా చేయగలిగితే నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొన్ని రాజకీయ పార్టీలు నేరాలకు కూడా వెనుకాడటం లేదని చంద్రబాబు అన్నారు.

పాస్టర్ ప్రవీణ్ ఘటనలో జరిగిన దుష్ప్రచారాన్ని పోలీసులు సమర్థంగా తిప్పికొట్టారని గుర్తుచేశారు. రాష్ట్రంలో గంజాయి నియంత్రణలో కొంత పురోగతి సాధించినప్పటికీ, ఇంకా పూర్తిస్థాయిలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. గంజాయి మత్తులో జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని సమర్థంగా నియంత్రించామని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

# నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు







● పస్రా ఎస్సై తాజుద్దీన్

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 23 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోనీ చల్వాయి గ్రామంలోని పలు కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి కిరాణా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. యువత ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా తదితర నిషేధిత వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. దుకాణదారులకు ఎస్సై తాజుద్దీన్ అవగాహన కల్పిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ నిషేధిత మత్తు పదార్థాలు, గుట్కా వంటి వస్తువులను విక్రయించవద్దని హెచ్చరి ంచారు. నిబంధనలు ఉల్లంఘించి ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే గ్రామ ప్రజలు, యువత డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పదంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అరోరా కాలేజీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

- ఎంసీపీఐ(యూ) నాయకుడు మార్టిన్ డిమాండ్



**మేడిపల్లి, జూలై 23(పీపుల్స్ న్యూస్)**
మేడిపల్లి మండలం పర్వతపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్–1లో ఉన్న నాలా బఫర్ జోన్‌లో ఆరోరా కాలేజీ యాజమాన్యం అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) ఎంసీపీఐ(యూ) మేడిపల్లి మండల కార్యదర్శి ముడి మార్టిన్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, సర్వే నంబర్–1లో నాలాకు 25 మీటర్ల బఫర్ జోన్ ఉన్నప్పటికీ, ఆ పరిధిలోనే ఆరోరా కాలేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. నాలా సహజ ప్రవాహానికి ఆటంకం కలిగేలా నిర్మాణాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పుడు పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు, వరద ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు.
నాలా బఫర్ జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, గ్రామ పటం, నాలా కొలతలు, బఫర్ జోన్ వివరాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలు జరిగితే వెంటనే వాటిని నిలిపివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(యూ) నాయకులు కలెక్టర్‌ను కోరారు. ఈ వినతి పత్రంతో పాటు నాలా ఫోటోలు, గ్రామ పటాలు, బఫర్ జోన్‌కు సంబంధించిన పత్రాలను కూడా సమర్పించినట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా ఈ అంశంపై జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని పార్టీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# భారత స్వతంత్ర సంగ్రామంలో విప్లవ యోధుడు

:● చంద్రశేఖర్ ఆజాద్ పాగర్తి సుధాకర్



**ఖమ్మం /నేలకొండపల్లి /జులై 23/(పీపుల్స్ న్యూస్ )**
భారతీయ జనతా పార్టీ యువమోర్చా నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్7 జయంతి సందర్భంగా పైనంపల్లి గ్రామం లో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివ్వాళ్ళు అర్పించడం జరిగింది ఈ సందర్బంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తనదైన శైలిలో విప్లవాత్మక పోరాటం సాగించిన మహోన్నత వీరుడు చంద్రశేఖర్ ఆజాద్,
?ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా, ఆ అమరవీరుని జయంతి జరుపుకోవడం అదృష్టం అన్నారు,గాంధీజీనిరాక రణోద్యమాన్ని ఉపసంహరించుకున్న తర్వాత, ఆజాద్ విప్లవ మార్గాన్ని ఎంచుకున్నారని,లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ అధికారి సాండర్స్ ను వధించడంలో భగత్ సింగ్, రాజ్‌గురులకు అండగా నిలిచారని,"సజీవంగా దొరకను" అంతిమ బలిదానం ఆజాద్ ఒక ప్రతిజ్ఞ చేశారని "నేను ఎప్పటికీ బ్రిటిష్ వారికి సజీవంగా చిక్కను... స్వేచ్ఛగా బతికాను, స్వేచ్ఛగానే మరణిస్తానని అన్నారని వారి చరిత్ర చెపుతుందని, అలహాబాద్‌లోని ఆల్ఫ్రెడ్ పార్క్‌లో (ప్రస్తుతం చంద్రశేఖర్ ఆజాద్ పార్క్) తన సహచరుడితో మాట్లాడుతుండగా, ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో బ్రిటిష్ పోలీసులు ఆయనను చుట్టుముట్టారని ?ఒక్కడిగానే తుపాకీతో బ్రిటిష్ పోలీసులను ఎదుర్కొని సుదీర్ఘంగా పోరాడి ?చివరకు తన వద్ద ఒకే ఒక్క బుల్లెట్ మిగిలి ఉన్నప్పుడు, బ్రిటిష్ వారి చేతిలో చావకూడదనే నిశ్చయంతో తనను తాను కాల్చుకుని మాతృభూమి ఒడిలో అమరుడయ్యారని,"దుష్మన్ కి గోలియోం కా హమ్ సామ్నా కరేంగే, ఆజాద్ హీ రహే హై, ఆజాద్ హీ రహేంగే!" అని అన్నారని అన్నారు,?భారత స్వాతంత్ర్య సమరంలో చెరగని ముద్ర వేసిన ఈ మహనీయుడి త్యాగాన్ని, దేశభక్తిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండల నాయకులు సూరెపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినూద్దీన్, కొండా హర్షవర్ధన్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి జెల్లా సురేష్,కొదమగుండ్ల స్వామి దాస్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు

# రూ. 1.23 కోట్ల నమ్మకద్రోహం, మోసం కేసులో నిందితుడికి జైలు శిక్ష




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 23 (పీపుల్స్ న్యూస్) :**
రూ. 1.23 కోట్ల నమ్మకద్రోహం, మోసం కేసులో నిందితుడికి నాంపల్లి కోర్టు శిక్ష ఖరారు చేశారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన రూ. 1.23 కోట్ల నిధుల మళ్లింపు, మోసం కేసులో నిందితుడికి నేరం రుజువు కావడంతో నాంపల్లిలోని గౌరవ ఎ××× అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు గురువారం తీర్పు వెలువరించింది . వివరాల ప్రకారం....... 3ఖీ ఇండస్ట్రీస్ లిమిటెడ్' సంస్థ తరపున ఆథరైజ్డ్ ఆఫీసర్ ఎస్. మురళీ మోహన్ శివకుమార్ (అసిస్టెంట్ మేనేజర్ – కమర్షియల్) ఇచ్చిన కోర్టు రెఫర్డ్ ఫిర్యాదు ఆధారంగా చాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఎం. వీర వెంకట కృష్ణారావు ఫిర్యాదు ప్రకారం, ఈస్ట్ ప్రశాంత్ నగర్, మూసారాంబాగ్‌కు చెందిన నిందితుడు ఎం. వీర వెంకట కృష్ణారావు,2013 నవంబర్ 5న సదరు కంపెనీలో 'ఏరియా సేల్స్ ఎగ్జిక్యూటివ్'గా చేరి, ఆ తర్వాత మలక్‌పేట్ డిపో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. 2016 ఏప్రిల్ 1 నుండి నవంబర్ 19మధ్య కాలంలో కంపెనీ తమ సాఫ్ట్‌వేర్‌ను ఈఆర్పి నుండి ఎస్ఎపీ కి అప్‌గ్రేడ్ చేస్తున్న సమయంలో, నిందితుడు కంపెనీ అనుమతి లేకుండా నకిలీ మాన్యువల్ బిల్లు (మ్యాన్యువల్ బిల్లులు) జారీ చేసి, డిపో నుండి సరుకును అక్రమంగా మళ్లించాడు. 2016 నవంబర్ 19న నిర్వహించిన ఆడిట్‌లో, స్టాక్ రికార్డుల ప్రకారం ఉండాల్సిన 17,720 యూనిట్ల సరుకుకు గాను, కేవలం 4,810 యూనిట్లు మాత్రమే భౌతికంగా లభ్యమయ్యాయి. దీనివల్ల రూ. 1,23,21,934/- విలువైన 12,910 యూనిట్ల సరుకు షార్టేజ్ (తక్కువగా) ఉన్నట్లు తేలింది. నిందితుడు తన తప్పును అంగీకరిస్తూ 2017 జనవరి 17 న మార్చి 11తేదీలలో బాండ్లు రాసిచ్చినప్పటికీ, ఆ సొమ్మును చెల్లించకుండా, ఏప్రిల్ 01న విధుల నుండి పరారయ్యాడు. అంతేకాకుండా కంపెనీ సిబ్బందిని బెదిరింపులకు గురిచేశాడు. సదరు మళ్లించిన సొమ్ముతో నిందితుడు ఆస్తులు, బంగారు ఆభరణాలు కొనుగోలు చేశాడని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ కేసులో సమగ్ర విచారణ చేపట్టిన చాదర్‌ఘాట్ పోలీసులు కోర్టులో ఆధారాలు సమర్పించగా, నేరం రుజువు కావడంతో న్యాయస్థానం గురువారం నేరం రుజువు కావడంతో నిందితుడికి 1 సంవత్సరం సాధారణ జైలు శిక్ష ?10,000/- జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి:

- ●నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి
- ●విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ హేయమైన చర్య
- ●సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు డిమాండ్




**ఖమ్మం /నేలకొండపల్లి/జులై 23/(పీపుల్స్ న్యూస్ )**
దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న నీట్ (NEET) పరీక్ష అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ నేలకొండపల్లి మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షలో అక్రమాలకు, పేపర్ లీకేజీలకు పాల్పడిన దోషులను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీచార్జ్ అత్యంత హేయమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని ఖండిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అణచివేసే అధికారం ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు. విద్యార్థులపై జరిగిన నిర్బంధ అమానుష చర్యలకు గాను ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, పరీక్షల నిర్వహణ తీరులోనూ, విద్యావ్యవస్థలోనూ తక్షణమే సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు వారిపై బలప్రయోగానికి దిగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులను చర్చల పేరుతో పిలిచి నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. విద్యార్థుల సమస్యలను అణచివేయకుండా వారితో చర్చించి న్యాయమైన పరిష్కారం చూపాలని, వారి డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మారిశెట్టి వేంకటేశ్వరరావు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తికి 15 రోజుల జైలు శిక్ష

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 23 (పీపుల్స్ న్యూస్):**



అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తికి న్యాయస్థానం 15 రోజుల జైలు శిక్ష విధించింది. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ అధికారులు నమోదు చేసిన ఇ-పెట్టీ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి న్యాయస్థానం 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది.వివరాల ప్రకారం...... చాదర్‌ఘాట్, మూసా నగర్ కు చెందిన ఫిరోజ్ ఖాన్ (27), ప్రైవేట్ ఉద్యోగి, నేరపూరిత ఉద్దేశంతో అనుమానాస్పద పరిస్థితుల్లో తిరుగుతుండగా చాదర్‌ఘాట్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, ఇ-పెట్టీ కేసు నమోదు చేసి నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు.ఈ కేసును విచారించిన హైదరాబాద్ 6వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం. భాస్కర్ నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఆయనకు 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు. ఈ కేసు విచారణ , దర్యాప్తును చాదర్‌ఘాట్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. ఎల్లకృష్ణ నిర్వహించగా, కోర్టు విధి నిర్వహణ అధి, కారిగా కానిస్టేబుల్ జి. బాధ్యతలు నిర్వర్తించారు.నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల అదుపునకు ఇటువంటి కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# క్యూనెట్ పిరమిడ్ మోసంపై హైదరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

**కేరళ రాష్ట్రానికి చెందిన ఐదుగురు నిందితులు అరెస్టు**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 23 (పీపుల్స్ న్యూస్):**

క్యూనెట్ పిరమిడ్ మోసంపై హైదరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న బహుళ అంచెల మార్కెటింగ్ (మల్టీ-లెవల్ మార్కెటింగ్) డబ్బు ప్రసార (మనీ సర్క్యులేషన్) స్కీమ్‌లపై హైదరాబాద్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ టీమ్-1 ఒక భారీ చర్య చేపట్టింది. గోవాలోని కాండోలిమ్‌లో ఉన్న 'నోవోటెల్ రిసార్ట్ & స్పా' నుండి క్యూనెట్ సంస్థకు చెందిన ఐదుగురు 'ఇండిపెండెంట్ రిప్రజెంటేటివ్'లను ఈ నెల 18న పోలీసులు అరెస్టు చేశారు. కేరళ రాష్ట్రానికి చెందిన ఈ నిందితులు, ఒక కంపెనీ ఈవెంట్‌కు హాజరైన సమయంలో కోట్లాది రూపాయల మోసానికి సంబంధించిన ఫిర్యాదు ఆధారంగా పట్టుబడ్డారు. వారి నుండి మూడు లగ్జరీ వాహనాలు, పలు కీలకమైన డిజిటల్ ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం. ఫిర్యాదుదారుడైన సర్దార్ శరత్‌పాల్ సింగ్ హైదరాబాద్ , బెంగళూరులలో జిమ్ ఏర్పాటు చేయడానికి ఖాళీ స్థలం కోసం వెతుకుతుండగా, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కేరళ రాష్ట్రం కోజికోడ్ కు చెందిన నిందితుడు మహ్మద్ ఫవాజ్ ( 28 ), పరిచయమయ్యాడు. వ్యాపార లాభసాటి అవకాశాలు ఉన్నాయని నమ్మించి ఈ పుల 09న ఫిర్యాదుదారుడిని బెంగళూరుకు పిలిపించారు. ఫిర్యాదుదారుడు బెంగళూరు చేరుకోగానే, మహ్మద్ ఫవాజ్ , అతని బృందం క్యూ నెట్ (విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) సంస్థను పరిచయం చేశారు. క్యూ నెట్ సంస్థ 'క్యూ ఐ గ్రూప్'తో అనుబంధం కలిగి ఉండి లగ్జరీ వస్తువుల వ్యాపారం చేస్తుందని తప్పుగా చిత్రీకరించారు. కల్పిత విజయగాథలు, వీడియో ప్రెజెంటేషన్లు చూపించడమే కాకుండా, తోటి వారి ఒత్తిడి తీసుకువచ్చి, తప్పుడు పట్టించే నివేదికలతో ఫిర్యాదుదారుడి చేత రూ. 7.50 లక్షలు పెట్టుబడి పెట్టించేందుకు సిద్ధం చేశారు.అంతేకాకుండా, వ్యాపారంలో ఒక సభ్యత్వాన్ని రిజర్వ్ చేసుకోవడానికి, త్వరలో గోవాలో జరగబోయే లీడర్‌షిప్ ఈవెంట్‌కు ఎంట్రీ పొందడానికి తక్షణమే రూ.30,000 డిపాజిట్ చేయాలని ఒత్తిడి తెచ్చారు. వారి మాటలను నిజమని నమ్మి, ఫిర్యాదుదారుడు తన యుపీఐ ద్వారా మహ్మద్ ఫవాజ్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఖాతాకు డబ్బులు బదిలీ చేశాడు.ఆ తర్వాత, తన భార్య , స్నేహితుడి సలహాతో ఫిర్యాదుదారుడు స్వయంగా విచారించగా.. క్యూనెట్ సంస్థ మనీ సర్క్యులేషన్ , పిరమిడ్ స్కీమ్ కార్యకలాపాలకు పాల్పడుతోందని సమాచారం తెలుసుకున్నాడు. నిందితులు రాతపూర్వక సంభాషణలను కావాలనే నిరుత్సాహపరుస్తూ, కేవలం ఫోన్ కాల్స్, జూమ్ మీటింగ్‌ల ద్వారా మాత్రమే మాట్లాడాలని, వ్యాపార ప్రతిపాదనను అత్యంత రహస్యంగా ఉంచాలని ఆదేశించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.విచారణ సమయంలో, క్యూనెట్ / విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో అనుబంధం ఉన్న పలువురు నిందితులు , ప్రతినిధులు ఉత్తర గోవాలోని కాండోలిమ్‌లో జరగబోయే "ఒనియన్ 25వ



PHOTOS OF ACCUSED PERSONS

A-4: Vinu @ Vinu Johnson D'Cruz

A-9: Varikottu Chalil Sivarajan Balraj

A-8: Manoj Ravindran Nair Subbalakshmi

A-3: Aswin Suresh

A-2: Mohammed Fawaz

వార్షికోత్సవం " ఈవెంట్‌కు హాజరవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ నేతృత్వంలో ఒక ప్రత్యేక పోలీస్ టీమ్ గోవాకు వెళ్లింది. పోలీసుల రాకను గమనించిన కొందరు అనుమానితులు ప్రదేశం నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులు స్పందించి మహ్మద్ ఫవాజ్, పాలక్కాడ్ కు చెందిన అశ్విన్ సురేష్ ( 27 ), తిరువనంతపురం కు చెందిన వినునట్ వినుజాన్సన్ డిక్రూజ్(32), తిరువనంతపురంకు చెందిన మనోజ్ రవీంద్రన్ నాయర్ సుబ్బలక్ష్మి ( 34 ) , కణ్ణేట వారికొట్టుచాలిల్ శివరాజన్ బలరాజ్ ( 32 ) లు అనే ఐదుగురు నిందితులను ఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకున్నారు. అన్ని చట్టపరమైన నిబంధనలు , ప్రక్రియలు పూర్తి చేసిన తర్వాత, నిందితులను గోవాలోని మపుసా ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని హైదరాబాద్‌కు తరలించేందుకు న్యాయస్థానం 'ట్రాన్సిట్ వారెంట్' మంజూరు చేసింది. అరెస్టయిన నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నవి. వీటిలో వాట్సాప్ చాట్‌లు, ఇన్‌స్టాగ్రామ్ సంభాషణలు, ఈమెయిల్స్ మరియు ఆర్థిక లావాదేవీల రికార్డులతో కూడిన ముఖ్యమైన డిజిటల్ ఆధారాలు లభించాయి.పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకోవడానికి , ఈ చట్టవిరుద్ధ కార్యకలాపాలతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తులను గుర్తించడానికి గాలింపు చర్యలు వేగవంతం చేయబడ్డాయి. ఈ ఆపరేషన్‌లో టయోటా ఫార్చ్యూనర్, కియా వాహనం,. ఎంజీ హెక్టర్, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు విచారణను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాఘవేందర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ రావు, ఎస్ఐలు దేవా సురేష్, అనిల్ కుమార్ , రాధిక తదితర బృందం నిర్వహిస్తోంది. ఈ విచారణ ఎస్ఐటి ఏసీపీ వై. హరీష్ కుమార్, ఈఓడబ్ల్యు టీమ్-1 ఏసీపీ వి. నరసింహారెడ్డి మార్గదర్శకత్వంలో హైదరాబాద్ సీసీఎస్, డీసీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. చైతన్య కుమార్, ప్రత్యక్ష పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# ప్రమాదకర రౌడీషీటర్‌పై 'పీడీ యాక్ట్' ప్రయోగం



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 23 (పీపుల్స్ న్యూస్):**

నగరంలో శాంతిభద్రతలను పరిరక్షించడం , పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా, కుల్సుంపుర పోలీసులు ఒక పాత నేరస్థుడిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ ఉత్తర్వులను అమలు చేశారు. చత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పుగూడ కల్లు కాంపౌండ్ ఎదురుగా నివసిస్తున్న బగిడి ఆకాష్ (33) చాత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలోని నమోదైన రౌడీషీటర్. ఇతను హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో అనేక తీవ్రమైన నేరాల్లో నిందితుడిగా ఉన్నాడు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, వరుస నేరాలకు పాల్పడుతున్న ఇతని ప్రవర్తనను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు ఇతనిపై పీడీ యాక్ట్ ఉత్తర్వులను జారీ చేశారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదేశాల మేరకు, గురువారం కుల్సుంపుర పోలీసులు ఈ పీడీ యాక్ట్ ఉత్తర్వులను అమలు చేసి, చట్ట రమైన ప్రక్రియల ప్రకారం సదరు నిందితుడిని ఒక సంవత్సరం కాలానికి జైలుకు తరలించారు.

# భార్యను దారుణంగా హత్య చేసిన భర్తకు యావజ్జీవ శిక్ష

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూలై 23 (పీపుల్స్ న్యూస్):**



భార్యను దారుణంగా హత్య చేసిన భర్తకు నాంపల్లి ×× అదనపు సెషన్స్ కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. వివరాల ప్రకారం.... నగరంలో మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, తీవ్రమైన నేరాలకు పాల్పడిన నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా హైదరాబాద్ సిటీ పోలీస్ సమర్థవంతంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో భార్యను అతి దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడికి నాంపల్లిలోని గౌరవ ×× అదనపు సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష (జీవిత ఖైదు) విధిస్తూ గురువారం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. కుల్సుంపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజయ్ నగర్, జియాగూడకు చెందిన నిందితుడు మెంద సంతోష్ (32) 2022 జూలై 15న తన భార్య సరితతో గొడవపడి, ఆమెపై దాడి చేసి, కత్తితో తీవ్రంగా గాయపరిచి, దుపట్టాతో ఉరివేసి దారుణంగా హత్య చేశాడు. మృతురాలి సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుల్సుంపుర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి కుల్సుంపుర ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ (ప్రస్తుతం ఇన్‌స్పెక్టర్, సీసీఎస్ హైదరాబాద్) ఈ కేసులో పక్కా సాక్ష్యాధారాలను సేకరించి, న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. సదరు కేసు పై విచారణ జరిపిన నాంపల్లిలోని గౌరవ ×× అదనపు సెషన్స్ న్యాయమూర్తి శ్రీమతి డి. బి. శీతల్ నిందితుడిపై నేరం రుజువు కావడంతో గురువారం నిందితుడు మెంద సంతోష్‌కి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. రూ. 2,000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో 3 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా వ్యవహరించిన అప్పటి దర్యాప్తు అధికారి అశోక్ కుమార్, ప్రాసిక్యూషన్ నిర్వహించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ, కోర్టు డ్యూటీ అధికారులు (సీడీఓలు ) పి. రమేష్, పి. వీరాంజనేయులు , కె. సురేష్ (ప్రాసెస్/సమ్మన్స్) డిపార్ట్‌మెంట్ సిబ్బంది సిహెచ్. శ్రీశైలం లను కుల్సుంపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. రాములు అభినందించారు. మహిళలపై దాడులు, నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, బాధితులకు న్యాయం జరిగేలా సమర్థవంతంగా పనిచేస్తామని ఈ సందర్భంగా పోలీసులు స్పష్టం చేశారు.

# కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్'

- **రూ. 3 లక్షల విలువైన 5000 నోట్ బుక్స్, 600 పెన్సిల్ బాక్సుల పంపిణీ**
- **మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి సేవా దృక్పథంపై సర్వత్రా హర్షం**











**శేరిలింగంపల్లి, జూలై 23 (పీపుల్స్ న్యూస్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చేపట్టిన 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం చందానగర్ డివిజన్‌లో అంబరాన్నంటింది. సామాజిక బాధ్యతలో ఎప్పుడూ ముందుండే మాజీ కార్పొరేటర్, 'బొబ్బ చారిటబుల్ ట్రస్ట్' డైరెక్టర్ బొబ్బ నవత రెడ్డి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తూ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. నాయకుడి జన్మదినాన్ని పేదలకు ఉపయోగపడేలా అర్థవంతంగా జరుపుకోవాలన్న సంకల్పంతో.. ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ. 3 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భారీ ఎత్తున విద్యా సామగ్రిని బహుమతిగా అందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బొబ్బ నవత రెడ్డి, బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ తీసుకున్న ఈ ప్రత్యేక చొరవ పట్ల స్థానికంగా విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

**ఐదు పాఠశాలలు.. 600 మంది విద్యార్థులు**

ఈ పంపిణీ కార్యక్రమానికి మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఉమ్మడి చందానగర్ డివిజన్ పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలను ఈ 'గిఫ్ట్ ఏ స్మైల్' కోసం ఎంపిక చేశారు. ఎం.పి.పి ఉర్దూ మీడియం స్కూల్, వేముకుంట, ఎం.పి.పి తెలుగు మీడియం స్కూల్, వేముకుంట, వేమన వీకర్ సెక్షన్ ఎం.పి.పి స్కూల్, శివాజీ నగర్ బస్తీ ఎం.పి.పి స్కూల్, ఇందిరా నగర్ బస్తీ ఎం.పి.పి స్కూల్, ఈ ఐదు పాఠశాలల్లో చదువుకుంటున్న సుమారు 600 మంది విద్యార్థులకు 5000 కు పైగా నోట్ బుక్స్, 600 పెన్సిల్ బాక్సులను (ఒక్కో బాక్సులో 2 పెన్సిల్స్, ఒక పెన్సిల్, స్కేల్, షార్పనర్, రబ్బర్) ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. నాణ్యమైన విద్యా సామగ్రి ఉచితంగా దక్కడంతో పేద విద్యార్థుల మోముల్లో చిరునవ్వులు విరబూశాయి.

**ఆదర్శంగా 'బొబ్బ చారిటబుల్ ట్రస్ట్' సేవలు**

పేదరికంలో ఉన్న విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కొనియాడారు. ఈ బృహత్తర కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ శర్మ, రాజన్న, ఎం.డి సలీం, చందర్ రావు, నగేష్ రెడ్డి, ప్రమోద్, అంజి, శేఖర్, వంశీ రెడ్డి, రామా రావు, అనంత రెడ్డి, శభన, సునీత, శ్రీనులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తెలంగాణకు సింగరేణి ఆత్మ లాంటిది .. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### సింగరేణితో తెలంగాణ ప్రజలది భావోద్వేగ బంధం





**ఖమ్మం/సత్తుపల్లి/ జూలై 23/(పీపుల్స్ న్యూస్ )** పోటీ ప్రపంచంలో సింగరేణి క్యాలరీస్ సంస్థను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వ్యాపార విస్తరణ ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి తెలంగాణకు ఆత్మలాంటిది.. కార్మికులు, ప్రజలతో 130 ఏళ్ల చరిత్రకలిగిన సింగరేణితో భావోద్వేగ అనుబంధం ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడమే కాకుండా, రాబోయే తరాలకు లాభదాయకంగా అందించడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. గురువారం సత్తుపల్లిలోని సింగరేణి ఒపెన్ కాస్ట్ బొగ్గుగనిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు. గనిలో బొగ్గు లభ్యత, పరిమాణం, బొగ్గు క్వాలటీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటుగాఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్ కో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూ, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు త్రాగునీరు కొరత రాకుండ పటిష్ట కార్యాచరణ.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







**ఖమ్మం/జూలై 23/(పీపుల్స్ న్యూస్ )** రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దిశగా ప్రజా ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేసింది. జిల్లావాసులకు ఎలాంటి తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని గత సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు యంత్రాంగం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది.?వేగంగా నీటి తరలింపు?భద్రాచలం వద్ద ఉన్న దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి వెనుక జలాలను నాగార్జునసాగర్ (ఛీఫ్రా) మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నేరుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు.క్షేత్రస్థాయిలో డిప్యూటీ సీఎం పరిశీలన?గురువారం నాడు ఎన్ఎస్పీ మెయిన్ బ్రాంచ్ కాలువకు వేగంగా వస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని, తరలింపు ప్రక్రియను సమీక్షించిన ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస చారి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ సిగ్గులేకుండా పార్లమెంట్‌లో నవ్వుతూ కూర్చున్నాడు



**హైదరాబాద్** ఉస్మానియా యూనివర్సిటీలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి నాయకురాలుమాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో దేశవ్యాప్తంగా యువత కొన్ని డిమాండ్లతో అక్కడకు చేరుకున్నారు. మన దేశంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రదాన్ వెంటనే రాజీనామా చేయాలి.. ఎందుకంటే ఆయన పదవిలో ఉన్న కాలంలో మన దేశంలోఉన్న పరీక్షా విధానం పూర్తిగా కుళ్లిపోయింది. ప్రతీ సారి అవినీతి జరుగుతోంది.. పేపర్ లీకులు జరుగుతున్నాయని ఫైర్ అయింది.ఈ సంవత్సరం నీట్ స్కాం కారణంగా 22 మంది విద్యార్థులు తమ జీవితాలను కోల్పోయారు. దానికి నైతిక బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రదాన్ అప్పుడే రాజీనామా చేసి ఉండాల్సింది. కానీ కోట్లాదిమంది డిమాండ్ చేస్తున్నా ఆయన ఇంకా సిగ్గు లేకుండా పార్లమెంట్‌లో నవ్వుతూ కూర్చున్నాడు.రెండు రోజుల క్రితం వేలాది మంది ఢిల్లీలో రోడ్లపైకి వచ్చి మేం పార్లమెంట్ వైపు వెళ్తాం. మా నిరసన మేం తెలుపుతామంటే వాళ్లపై టియర్ గ్యాస్ ప్రయోగించడమే కాకుండా లాఠీచార్జి కూడా చేశారు. ఆడవాళ్లను మగపోలీసులు వాళ్లను లాగి బట్టలు చింపి వాళ్లను హింసించారు. వందలాది మంది ఇంకా ఆస్పత్రుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసింది. విద్యార్థుల గురించి అవసరం లేదు కేవలం మా పదవులు, వ్యాపారుల ఆస్తులేకాకుండా లాఠీచార్జి కూడా చేశారు. ఆడవాళ్లను మగపోలీసులు ముఖ్యం అన్నట్టు కేంద్ర ప్రభుత్వ తీరు ఉన్నదని మండిపడ్డది.

# మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాపురం నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



**పటాన్ చెరు, జులై 23:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాపురం నరసింహారెడ్డి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముత్తంగి విభాగం పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాలు, ప్రజల సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. అలాగే, ముత్తంగి విభాగంలో శాపురం నరసింహారెడ్డి చేపడుతున్న ప్రజాసేవా కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా, పారిశుద్ధ్య కార్మికుల సన్మానం, ప్రత్యేక పనుల పర్యవేక్షణ, ప్రజలతో ప్రత్యక్ష సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు మరియు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం కోసం తీసుకుంటున్న చర్యలను నీలం మధు ముదిరాజ్‌కు తెలియజేశారు.శాపురం నరసింహారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను నీలం మధు ముదిరాజ్ అభినందించారు. ఇదే సేవా స్ఫూర్తితో ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆయనకు సూచించారు.

# భూముల రీ సర్వేతో భూ సమస్యలు ఇక చెల్లు అవుతాయని కలెక్టర్ ప్రతిమాసింగ్.





**మెదక్,జూలై,23,**
గురువారం మెదక్ మండలం కోమటూరు గ్రామంలో భూభారతి భూముల రీ సర్వేలో గ్రామసభలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.భూభారతి భూముల రీ సర్వే గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి మోకాపై సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు ప్రభుత్వం లబ్ది చేకూర్చనుందని, అక్రమంగా పట్టాలు పొంది ప్ర భుత్వ సంక్షేమ ఫలాలు పొందుతున్న వారికి ఇకపైన రద్దయ్యేలా చర్యలు చే పడతామని, నిజమైన రైతులకు న్యాయం చేస్తామన్నారు. భూ భారతి రెవె న్యూ సదస్సుల్లో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీ లించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలుతీసుకుంటామన్నారు.రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగనలోకి తీసుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారిస్తామని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమిస్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూముల సైతం నిర్ధారణ అవుతాయన్నారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్ర మిస్తే చర్యలు తీసుకుం టామన్నారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్దుర్తి ఎస్ఐ

**- ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలి: ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



**మెదక్,జూలై,23,)** ఎల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా కర్ణాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ఎల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని ఎస్ఐ కర్ణాకర్ రెడ్డికి సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని తెలిపారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనిసూచించారు.ఇంతకుముందు ఎల్దుర్తి ఎస్ఐగా విధులు నిర్వహించిన రాజు జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

శుక్రవారం, జూలై 24, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# "యువత భవిష్యత్తును నాశనం చేసింది మీరే"- ప్రధానిపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు



**ఢిల్లీ :**నీట్ పేపర్ లీక్ వ్యవహారం, జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో విపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శల దాడిని తీవ్రతరం చేశాయి. మన విద్యావ్యవస్థను నాశనం చేయడంతో పాటు, ఆ అక్రమాలకు కారణమైన వారిని ప్రభుత్వమే కాపాడుతోందని ప్రతిపక్ష నేతలు ప్రధాని మోదీని ఉద్దేశించి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువత భవిష్యత్తును అత్యంత దారుణంగా దెబ్బతీసింది కేంద్రమేనని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పక్షాన మూడు ప్రధాన డిమాండ్లను కేంద్రం ముందుంచారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, జరిగిన పరిణామాలకు విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.'మోదీ హయాంలో విద్యావ్యవస్థ క్షీణించింది'మరోవైపు, కాంగ్రెస్? జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా స్పందించారు. మోదీ పాలనలో విద్యా వ్యవస్థ క్షీణించిందని విమర్శించారు. అలాగే, శాంతియుతంగా నిరసన చేస్తున్న యువతపై లాఠీఛార్జ్ చేసిందని, వారి పట్ల నిర్దాక్షిణ్యంగా క్రూరంగా ప్రవర్తించిందని దుయ్యబట్టారు. ఒక్కసారి ఏసీ గదుల నుంచి బయటకు వచ్చి, నియంతృత్వానికి వ్యతిరేకంగా వీధుల్లో రక్తం చిందించిన యువతీ యువకుల కళ్లలోకి చూడండి అని వ్యాఖ్యానించారు. యువత కేవలం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించడం, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని కోరుకుంటున్నారని చెప్పారు. విద్యా వ్యవస్థను ఆర్ఎస్ఎస్ తమ ఆధీనంలోకి తీసుకుందని ఆరోపించారు. అలాగే దేశంలో నిరుద్యోగం ఆకాశాన్నంటు తోందని అన్నారు. కాంట్రాక్టు పద్ధతి పరాకాష్టకు చేరిందని తెలిపారు.మరోవైపు, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నీట్‌పేపర్ లీకేజీకి సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని వ్యాఖ్యానించారు. అలాగే, బుధవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డా నిర్వహించిన మీడియా సమావేశంపై రాసుకొచ్చారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు సమాధానం ఇవ్వలేక జేపీ నడ్డా పత్రికా సమావేశం పెట్టారని ఆరోపించారు. ఈ ప్రెస్ మీట్ అంతా కేవలం గత ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపడమే తప్ప, ప్రస్తుత సమస్యకు సమాధానం చెప్పేలా లేదని ఎద్దేవా చేశారు. దీన్ని బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వంలో భయం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. అలాగే, మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పూర్తిగా విఫలమైందని ఆరోపి ంచారు. ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు కనీసం 9 సార్లు పేపర్ లీక్ ఘటనలు జరిగాయని జైరాం రమేశ్? గుర్తుచేశారు. తాజాగా నీట్ యూజీ 2026 లీక్‌తో పాటు, ఎన్‌టీఏ నిర్వహించిన పరీక్షలలో కూడా భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఎన్‌టీఏ సంస్కరణల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ కె. రాధాకృష్ణన్ కమిటీ ఏకంగా 101 సిఫార్సులతో కూడిన నివేదికను సమర్పించినప్పటికీ, ప్రభుత్వం వాటిని సరిగ్గా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. ఇక, దేశ రాజధానిలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోని విద్యార్థుల ఆగ్రహం ప్రధాని మోదీ అసమర్థతపై, విఫలమైన విద్యా విధానాలపైనేనని పేర్కొన్నారు. పార్లమెంట్ ప్రాంగణంలో నిరసనలుఇదిలా ఉండగా, పేపర్? లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనల నేపథ్యంలో, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలన్న తమ డిమాండ్‌ను విపక్షాలు పునరుద్ఘాటించాయి. ఈ క్రమంలో గురువారం పలువురు ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. ఈ ప్రదర్శనలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ పాల్గొన్నారు.

## ప్రధాని నివాసం ముందు కాంగ్రెస్ నిరసన



**న్యూఢిల్లీ:**న్యూఢిల్లీలోని ప్రధాని నివాసం ముందు జులై 21న నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ నిరసన కార్యక్రమం చేపట్టడాన్ని సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి విమర్శించారు. కాంగ్రెస్ నిరసనల్లో చిత్తశుద్ధి లోపించిందని అన్నారు. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు నిరసనకు దిగినప్పుడే కాంగ్రెస్ కూడా వచ్చి నిరసనల్లో పాలుపంచుకుని ఉండాల్సిందని వ్యాఖ్యానించారు. పేపర్ లీక్ ఉదంతంపై సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ జంతర్‌మంతర్ వద్ద తొలుత ఆమరణ దీక్ష ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ తరువాత పోలీసులు ఆయనను ఆసుపత్రికి తరలించడంతో ప్రస్తుతం అక్కడే దీక్షను కొనసాగిస్తున్నారు.నిరసనల్లో రాజకీయ పార్టీలు కూడా రంగ ప్రవేశం చేయడంపై వాంగ్‌చుక్ భార్య పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వాంగ్‌చుక్ పేరుప్రఖ్యాతులను తమకు అనుకూలంగా వాడుకునేందుకు రాజకీయ పక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అయితే, ప్రజలను మభ్యపెట్టడం ఇక సాధ్యం కాదని అన్నారు. చిత్తశుద్ధి లేని వారిని యువతే పంపించేస్తారని అన్నారు. కాక్రోచ్ జనతా పార్టీ సారథ్యంలో నిరసనలు రాజకీయ పక్షాలకు గట్టి సందేశం పంపించాయని ఆమె అన్నారు. తమ దృష్టిలో పార్లమెంటే అత్యున్నత వ్యవస్థ అని, తమకు ఇక ప్రతిపక్షం, పాలకపక్షం లేదని వ్యాఖ్యానించారు. పార్లమెంటే ఈ అంశంపై దృష్టి సారించాలని కోరుతున్నామని అన్నారు. రాజకీయ లక్ష్యాలు లేని వారు తమతో కలిసి రావచ్చని అన్నారు. నిజాయతీ, స్వచ్ఛత పునాదిగా ఈ ఉద్యమం ఆరంభమైందని గీతాంజలి చెప్పారు. సొంత ఎజెండాలతో వచ్చే వారు తమంతట తామే పక్కకు తప్పుకోవాల్సి వస్తుందని అన్నారు. నేతలు జులై 21న ప్రధాని నివాసం ముందు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. దీంతో, పోలీసుల రాహుల్ గాంధీని అక్కడి తరలించాల్సి వచ్చింది.

## ఢిల్లీలో మెట్రో స్టేషన్ల మూసివేత.. జోక్యం చేసుకోవాల్సి వస్తుందన్న సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో సీజేపీ నిరసనల నేపథ్యంలో పలు మెట్రో స్టేషన్లను మూసివే యడంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలతో పాటు సుప్రీంకోర్టుకు వచ్చే న్యాయవాదులు, వ్యాజ్యదారులు, కోర్టు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మధ్యాహ్నంలోగా పరిస్థితి సరిదిద్దకపోతే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలను కారణంగా చూపుతూ ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ () వరుసగా రెండో రోజు కూడా 16 మెట్రో స్టేషన్లను మూసివేసింది. ఈ నిర్ణయంతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మెట్రో స్టేషన్ల మూసివేత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ బార్ అసోసియేషన్ ఓ పిటిషన్ వేసింది. దీనిపై సీజేఐ స్పందిస్తూ.. మధ్యాహ్నం వరకు వేచి చూద్దామని, ఆ తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోతే తాము జోక్యం చేసుకుంటామని పేర్కొన్నారుఇదిలా ఉండగా, నిరసనకారులు జంతర్ మంతర్ వద్ద తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్లు చేస్తున్నారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు ఢిల్లీ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మరోవైపు పార్లమెంట్‌ను కూడా ఈ లీకేజీ వ్యవహారం కుదిపేస్తోంది. అధికార, విపక్ష ఎంపీల పోటాపోటీ నిరసనలతో సభ పలుసార్లు వాయిదా పడింది.

# "విద్యార్థుల భవిష్యత్తు కంటే మాకు ఏదీ ముఖ్యం కాదు- దోషులకు కఠిన శిక్షపడేలా చేస్తాం":



**న్యూ ఢిల్లీ :**నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా తీవ్ర స్థాయిలో స్పందించారు. విద్యార్థుల భవిష్యత్తు కంటే తమకు ఏదీ ముఖ్యం కాదని, యువత భవిష్యత్తుకే తమ తొలి ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు పడేలా చూసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని ప్రకటించారు. యువత భవిష్యత్తుతో ఆడుకుంటూ వారికి హాని చేస్తున్న పేపర్ లీక్ మాఫియాను, దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. యువత భవిష్యత్తుతో తాము ఎలాంటి రాజీ పడేది లేదని, అక్రమార్కులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని మోదీ విద్యార్థులకు భరోసా ఇచ్చారు."దేశ యువత సంక్షేమం, భవిష్యత్తు కంటే మాకు ముఖ్యమైనది ఏదీ లేదు. పేపర్ లీక్ దోషులను వేగంగా, కఠినంగా శిక్ష పడేలా చూసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించాం. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు మేము తీసుకుంటున్న చర్యల పరంపరలో ఇదొకటి. దేశ యువత భవిష్యత్తుకు హాని తలపెట్టేవారిని వదిలిపెట్టబోము" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.మరోవైపు, తాము నిరసనలను ముగించాలంటే కేంద్ర ప్రభుత్వం ఈ మూడు డిమాండ్లను నేరవేర్చాలని సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ తెలిపారు. "మొదటిది- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. రెండోది- నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులందరి కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం అందించాలి. మూడోది- శాంతియుతంగా నిరసన చేసినవారిపై అనవసరంగా నమోదు చేసిన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకో వాలి. భవిష్యత్తులో ఈ నిరసనకు సంబంధించి ఎవరిపైనా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని ప్రభుత్వం హామీ ఇవ్వాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో బేరసారాలు ఉండవు. మా డిమాండ్లు నెరవేరే వరకు నిరసనలు కొనసాగుతాయి. ఆస్పత్రిలో ఉన్నప్పటికీ నిరాహార దీక్షను కొనసాగిస్తున్న సోనమ్ వాంగ్‌చుక్‌తో నేను మాట్లాడాను. నిరసనలను శాంతియుతంగా చేపట్టాలని మేము నిర్ణయించుకున్నాం" అని సౌరవ్ దాస్ తెలిపారు.నిరసనలతో అట్టుడుకుతున్న దేశ రాజధానిపరీక్షా పత్రాల లీక్‌లు, విద్యా రంగంలో వ్యవస్థాగత సమస్యలపై కేంద్రానికి వ్యతిరేకంగా సీజేపీ కార్యకర్తలు, విద్యార్థులు దేశ రాజధాని దిల్లీలో తమ ఆందోళనలను ఉద్ధృతం చేశారు. దిల్లీలోని టాల్‌స్టాయ్ మార్గ్, జన్‌పథ్‌లో విస్తృత నిరసనలు చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శన సందర్భంగా ఆందోళనకారులు బీజేపీ, ఆర్ఎస్ఎస్, దిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే పలువురు నిరసనకారులు కదులుతున్న కార్లు, బస్సులను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. రోడ్డుపై పడుకోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది.తాను దాదాపు నెల రోజులుగా ఈ నిరసనల్లో పాల్గొంటున్నానని బిహార్‌కు చెందిన ఓ ఆందోళనకారుడు తెలిపాడు. తమ డిమాండ్లు నెరవేరే వరకు జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనల్లో పాల్గొంటామని చెప్పారు. "నేను బిహార్ వాసిని. మంతర్ వద్ద నిరసన కొనసాగుతున్నంత కాలం ఇక్కడే ఉంటాను. నా వాదన ఏమిటంటే పోలీసులను ప్రజల నుంచే ఎంపిక చేస్తారు. ప్రజలకు సేవ చేయడమే పోలీసుల విధి. కానీ వారు ప్రజలకు సేవ చేస్తున్నారా? నిరసనకారులతో కూర్చుని చర్చిస్తున్నారా? లేదు. మోదీకి ఇబ్బందిగా అనిపించినప్పుడల్లా ఆయన హిందూ-ముస్లిం విభజన తెస్తారు.

## దేశ యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం




**న్యూ ఢిల్లీ :**దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ ఆరోపణలు రాజ కీయంగా వేడెక్కుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పేపర్ లీక్ కేసుల్లో నిందితులకు వేగంగా శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఈ నిర్ణయానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా మద్దతు తెలుపుతూ ఇది యువత సంక్షేమం, వారి ఉజ్వల భవిష్యత్తుపై మోదీ ప్రభుత్వ నిబద్ధ తకు నిదర్శనమని పేర్కొన్నారు.' పారదర్శ కత తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం' గురు వారం సోషల్ మీడియా వేదికగా స్పందించిన అమిత్ షా, "యువత సంక్షేమం, వారి ఉజ్వల భవిష్యత్తు మోదీ ప్రభుత్వానికి అత్యంత ప్రాధా న్యత కలిగిన అంశాలు. పేపర్ లీక్ కేసుల్లో దోషులపై వేగంగా విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకునేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలన్న ప్రధాన మంత్రి నిర్ణయం ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తోంది" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, పేపర్ లీక్‌ల ద్వారా యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే వారిపై తీసుకుంటున్న ఈ చర్య దేశంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. పోటీ పరీక్షలపై యువత నమ్మకాన్ని నిలబెట్టడం, పరీక్షా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన వ్యాఖ్యల సారాంశం.ఇదే అంశంపై బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ కూడా కీలక ప్రకటన చేశారు. "దేశ యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. పేపర్ లీక్‌లకు పాల్పడిన వారికి వేగవంతమైన, కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయి ంచాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చాం. యువత భవిష్యత్తును దెబ్బతీయా లని చూసే ఎవరినీ వదిలిపెట్టం" అని ప్రధాని స్పష్టం చేశారు. కేంద్రం ఈ నిర్ణయం తీసుకో వడం వెనుక దేశవ్యాప్తంగా కొనసాగు తున్న నిరసనలే ప్రధాన కారణంగా కనిపిస్తున్నా యి. నీట్-యూజీ పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నా యి.పలు రాష్ట్రాల్లో విద్యార్థులు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతుండగా, ఈ అంశం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కూడా ప్రభావితం చేస్తోంది. విపక్షాలు నీట్ పేపర్ లీక్ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరపా లని పట్టుబడుతున్నాయి. దీంతో లోక్‌సభలో పలుమార్లు అంతరాయాలు చోటుచే సుకున్నా యి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ లు సౌగత రాయ్, మహువా మొయిత్రాలు గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి చర్చించారు.అంతకుముందు ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన స్పీకర్ ఓం బిర్లా, ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని, సభా నియమావళి ప్రకారం ఏ విధంగా చర్చ నిర్వహించాలనుకుంటున్నారో విపక్షాలు సూచించాలని తెలిపారు. అయితే, వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పేపర్ లీక్ అంశంతో పాటు విద్యార్థులపై పోలీసుల చర్యలు, అయోధ్య రామాలయానికి సంబంధి చిన ఆరోపణల నేపథ్యంలో సభా కార్యకలా పాలు తరచూ నిలిచిపోతున్నాయి. ఇక బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కూడా ప్రధాని నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. పార్లమెంట్‌లో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ, విపక్షాలు అనవసర రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు.

## నీట్‌తోపాటు అన్ని అంశాలపై చర్చకు కేంద్రం సిద్ధం



**న్యూఢిల్లీ, జులై 23:** పార్లమెంట్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీక్ సహా అన్ని అంశాలపై చర్చించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా జరగనివ్వ కుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం అయ్యేలా వ్యవహరిస్తున్నారంటూ ఎంపీ రాహుల్‌గాంధీతోపాటు కాంగ్రెస్ పార్టీపై ఆయన మండిపడ్డారు. నీట్ పేపర్ లీక్ కేసులో ఇప్పటికే 17 మందిని అరెస్ట్ చేశారని గుర్తు చేశారు.విద్యార్థుల జీవితంతో చెలగాటం ఆడిన వారిని ఎవరిని ఉపేక్షించమని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు. పేపర్ లీకు తరహా ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని కేంద్రం స్పష్టం చేసినా.. రాద్ధాంతం చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై నిప్పులు చెరిగారు.విద్యార్థులతో కాంగ్రెస్, ఆప్‌లు రాజకీయం చేస్తున్నాయని ఎంపీ లక్ష్మణ్ ఆరోపి ంచారు. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సభలో నిర్మాణాత్మక చర్చలు జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారంటూ నకిలీ లేఖ వైరల్.



**ఢిల్లీ:** కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారంటూ ఓ నకిలీ లేఖ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఈ లేఖ కొన్ని గంటల్లోనే అన్ని సోషల్ మీడియా వేదికల్లో వైరల్‌గా మారింది. దీనిపై పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందం స్పందించింది. కేంద్ర మంత్రి రాజీనామా వార్తలను పూర్తిగా ఖండించింది. ధర్మేంద్ర ప్రధాన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయలేదని స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా నకిలీదేనని తేల్చి చెప్పింది.దీనిపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లు వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని దవిజ్ఞప్తి చేసింది. ఎవరో ఆకతాయిలు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేరుతో నకిలీ రాజీనామా లేఖను సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్రం పేర్కొంది. మరోవైపు, నకిలీ లేఖలు సృష్టించి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దు



**న్యూ ఢిల్లీ :**నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పేపర్ లీక్‌తో సంబంధమున్న అన్ని అంశాలపై సమగ్ర చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. విపక్షాలు అడిగే ప్రశ్నలకు పార్లమెంటులో సమాధానాలు ఇస్తామన్నారు. అయితే, విపక్షాలు చీటికిమాటికి గోల్‌పోస్టు మారుస్తున్నా యని, విద్యార్థుల భవిష్యత్ గురించి తమకు పూర్తి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయ్యాయని, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయని నడ్డా వ్యాఖ్యానించారు. విద్యార్థుల అంశాన్ని రాజకీయంగా వాడుకోవటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాలనే టార్గెట్‌గా చేసుకుని రాహుల్‌గాంధీ రాజకీయాలు చేస్తున్నా రని మండిపడ్డారు. హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగిందని, తెలంగాణలో ఇంటర్ పేపర్, కేరళ, తమిళనాడులో పేపర్లు లీక్ అయ్యాయని తెలిపారు. బంగాల్, కర్ణాట కలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొ న్నారు. కానీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం బాధ్యయుతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసనల నేపథ్యంలో నడ్డా దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మీడియాకు వివరాలు తెలియజేశారు.విద్యార్థులకు ఎలాంటి అన్యాయం నీట్ పేపర్ లీక్ ఆందోళనకారులకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థులను విపక్షాలు కీలుబొమ్మలుగా చేసుకున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థులు, యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

# సంపాదకీయం




## యువత ఆక్రోశానికి..

# సమాధానమేదీ

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వరుసగా నాలుగోరోజు కూడా ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. సమావేశాలు సజావుగా సాగడం లేదు. నీట్ లీకేజీపై ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు దిగింది. నీట్ లీకేజీకి బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సంసద్ చలో ఆందోళనకు పిలుపునిచ్చింది. వారి ఆందోళనలో వందశాతం న్యాయం ఉంది. ఎందుకంటే పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థులు...పాలకులు అయినప్పుడు ప్రజలు స్పందిస్తారు. నిలదీస్తారు. నీట్ పరీక్ష వల్ల జరిగిన గందరోగళం ఎందరినో బలితీసుకుంది. ఎందరో తల్లిదండ్రులు క్షోభకు గురయ్యారు. దీనిని ఓ చిన్న సమస్యగా ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ విద్యార్థులకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. ఇకపోతే నాలుగు రోజులుగా గందరగోళం జరుగుతున్నా ప్రధాని మోడీ మౌనం వీడడం లేదు. కేవలం ఎక్స్ వేదికగా కఠినంగా వ్యవహరిస్తామని, నీట్ దోషుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. దేశంలో ఓ పెద్ద ఆందోళన జరుగుతంటే ఇదేనా ప్రధానిగా ఉన్న వ్యక్తి చేయాల్సిన పని. మణిపూర్ అల్లర్లు, ఢిల్లీలో రైతుల ఆందోళన, నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, అయోధ్య విరాళాల చోరీ..ఇటీవల వరుసగా జరిగిన సంఘటనలు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటిపై పార్లమెంటులో చర్చించడం జరగాలి. ప్రధాని మోడీ మౌనం వీడి పార్లమెంట్‌కు వచ్చి, నేరుగా సమాధానం చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మౌనమునిగా విమర్శించిన మోడీ ఇప్పుడు అంతకు మించి మౌనంగా మారారు. పార్లమెంట్ జరుగుతన్నా రాకుండా చోద్యం చూస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం సరికాదు. ఇక్కడ సమాధానం చెప్పడం అంటే దేశప్రజలకు సమాధానం చేరవేయడంగా గుర్తించాలి. బాధ్యతగల ప్రధానిగా మోడీ పార్లమెంట్‌కు వచ్చి సమాధానం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఆయన వందిమాగధులు ఇదంతా విపక్షాలతో తమకున్న పంచాయితీలాగా సవాళ్లు విసరుతున్నారు. దేశం తీవ్ర ఆందోళనలో ఉంటే ఇదేనా పాలక పార్టీ వ్యవహరించే తీరు. ఇకపోతే దేశంలోని వ్యవస్థల్లో అవినీతి పాతుకుపోయిందనడానికి నీట్ పేపర్ లీకేజీ వంటివి పరాకాష్టగా చూడాలి. అవినీతి అన్నది రాజకీయ నాయకుల హక్కుగా మారింది. ప్రజలను ఏమార్చి, అధికారం చేపట్టగానే, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దేశహితం, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు అనవరమైన నిర్ణయాలు తక్కువే జరుగుతున్నాయి. ఇటీవల రామమందిరంలో విరాళాల చోరీ ఘటన తెలిసిందే. అవినీతి కేసుల్లో దోషులకు మరణశిక్ష విధించాలి. అవినీతి సాధారణమేనని సగటు భారత పౌరులు ఆలోచించే పరిస్థితి నెలకొన్నది. దొరికే వరకు కూడా ఇది తప్పు అని కూడా భావించడంలేదు. వ్యవస్థలో అవినీతిని రూపుమాపాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని సవరించాలి. దోషులకు మరణ శిక్ష విధించేలా మార్పులు చేయాలి. ఉన్న చట్టాలతోనే కఠిన శిక్షలు విధించాలి. ఇకపోతే దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. గత పదేళ్లలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా బాధ్యులైన వారికి పడిన శిక్షలు మాత్రం సున్నా అని ధ్వజమెత్తారు. నిజంగానే ఇది ముమ్మాటికీ నిజం. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడానికి ముందే ప్రధాని మోడీ పార్లమెంటులో స్పందించి ఉంటే ఈ గందరగోళం చెలరేగేది కాదు. ప్రతి ఆందోళనను రాజకీయ కోణంలో చూడడం, విపక్షాలను తిట్టిపోయడం వల్ల సమస్యలను పాలకులు గుర్తించడం లేదు. ఒకప్పుడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత విద్యా వ్యవస్థ.. అక్రమాలు, లీకేజీలకు నిలయంగా మారింది. దేశంలో పేపర్ లీకేజీలు ఒక పెద్ద మాఫియాగా మారాయి. దీని వెనుక ఉన్న బడాబాబులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతూ వస్తోంది. జంతర్ మంతర్ వద్ద భారతీయ యువత నిరసనలను సీరియస్‌గా తీసుకోవాల్సి ఉండగా, దానిని అణచివేయడం ఎలా అన్న ఆలోచననే అధికారపక్షం ఆలోచన చేయడం సరికాదు. నిరసనల్లో లక్ష మందికి పైగా యువకులు, విద్యార్థులు పాల్గొని ఉంటారని ఫోటోలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. ఎంతోకాలంగా ఆగ్రహంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని అనుకూలంగా తీసుకుని, వెల్లువెత్తి జనసంద్రంగా మారినట్లు మనకు కనిపిస్తోంది. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా స్వచ్ఛందంగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకుని, సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు. ఇంకో ముఖ్య విషయమేమంటే వచ్చిన వారిలో యువ మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో వాస్తవం. కేవలం నీట్ తదితర ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే యువత జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చరిల్లు తోన్న నిరుద్యోగం, అవినీతిమయమైన అధికార వ్యవస్థలు, రాజకీయ పార్టీల కపటాలు అన్నీ కలగలిపి వారిని ఈ నిరసనలో పాల్గొనేలా ప్రోత్స హిం చాయనే చెప్పాలి. విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగాలను వెతుక్కుంటున్న వారు, నియామకాలలో అవకతవకలకు బాధితులైనవారు ఎందరో ఆ నిరసనకారుల్లో ఉన్నారని చెప్పక తప్పదు. దేశ పాలనావ్యవస్థల్లో అవినీతి మితిమీరి, రాజకీయ అవినీతి పెరిగి పోవడం, పాలకుల విలాసాలు, ప్రజలేమో అవస్థల పాలవుతున్న తీరు కారణంగా యువత నిరసనలకు ఉద్యమిం చిందని చెప్పక తప్పదు. దీనికి విదేశీ హస్తం ఉందనో లేదా మరే ఇతర కారణాలనో చూపి మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు కూడా మంచిది కాదు. సమస్యలను గుర్తించి పాలకులు తమ తీరును మార్చుకోవాలి. ఇది కేంద్ర రాష్ట్రాల పాలకులుకు ఓ హెచ్చరిక కావాలి. అలాగే ఈ యువ నిరసన ఒక ఆరంభం మాత్రమే. ఇది దావానలంలా విస్తరించినా ఆశ్చర్య పోన వసరం లేదు. పాలకులు బుద్ధి తెచ్చుకుని మారకపోతే యువత చరిత్ర సృష్టిస్తుందని చెప్పక తప్పదు.

# కోచింగ్ సెంటర్లకు దాసోహంగా మారిన నీట్

### వెంటనే రద్దు చేసి, రాష్ట్రాలకే బాధ్యతలు ఇవ్వాలి

### విద్యార్థుల ఆందోళనకు మద్దతు పలికిన మాజీ సిఎం స్టాలిన్



**చెన్నై,జులై 23:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన నిరసనలపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. నీట్ పరీక్షను నిలిపివేయడమే విద్యార్థుల సమస్యలకు ఏకైక పరిష్కారమని పేర్కొన్నారు. 'రాష్ట్రాలను నమ్మండి.. నీట్‌ను రద్దు చేయండి' అని డిమాండ్ చేశారు. నీట్ ప్రవేశపెట్టిన మూడు ప్రధాన లక్ష్యాల్లోనూ ఈ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని స్టాలిన్ ఆరోపించారు. విద్యలో సమాన అవకాశాలు కల్పించడం, పారదర్శకత పెంచడం, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలు సాధించడంలో నీట్ విఫలమైందని విమర్శించారు. పాఠశాల విద్యా వ్యవస్థను బలహీనపరిచి, కోచింగ్ సెంటర్ల ఆధిపత్యాన్ని పెంచే పరిస్థితిని నీట్ తీసుకువచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆవేదన, ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని స్టాలిన్ వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం తన వైఖరిని పున:సమీక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. సామాజిక న్యాయాన్ని పరిరక్షించాలంటే నీట్ రద్దు అత్యవసరమని స్పష్టం చేశారు. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నీట్ అన్యాయం చేస్తోందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్టాలిన్ స్పష్టం చేశారు.

# నీట్‌పై విద్యార్థుల ఆక్రందన సబబే

- దానికి సానుకూలంగా స్పందించాల్సిందే
- ప్రభుత్వ విధానాలను

### తూర్పారా బట్టిన కమల్ హాసన్



**న్యూఢిల్లీ,జులై 23:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన నిరసనలకు ప్రముఖ నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్ హాసన్ మద్దతు ప్రకటించారు. విద్యార్థుల ఆందోళనలపై స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. 'ఒక బిడ్డ ఏడ్చినప్పుడే మనం వినాల్సింది. కానీ ఎంతోమంది పిల్లలు ప్రాణాలు కోల్పోయే వరకు వేచి చూశాం. నేర్చుకోవడం స్థానంలో శిక్షణ, జిజ్ఞాస స్థానంలో ఆందోళన, ప్రతిభ స్థానంలో నేర ప్రవృత్తి చోటుచేసుకుంది. ఇది కుళ్లిపోయిన వ్యవస్థ' అని వ్యాఖ్యానించారు. విద్యార్థులకు సమాధానాలు, అవకాశాలు అందించాల్సిన వ్యవస్థ వారిని అడ్డంకులు, ఒత్తిళ్లు, నిరాశల వైపు నెట్టివేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'పిల్లలకు సమాధానాల బదులుగా అడ్డంకులు, లాఠీలు ఎదురైతే అది ఒక దేశ వైఫల్యానికి సంకేతం' అని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త, విద్యా సంస్కరణల కోసం పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను ఉద్దేశించి కమల్ హాసన్ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. 'దేశానికి రాబోయే ప్రయాణంలో మీ అవసరం ఉంది. దయచేసి మీ నిరాహార దీక్షను విరమించండి' అంటూ కోరారు. అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన భావోద్వేగ సందేశం ఇచ్చారు. 'భారతదేశ బిడ్డలారా.. మీరే మాలో ఉత్తములు. మీరు మీ కర్తవ్యాన్ని నెరవేర్చారు. ఇప్పుడు దేశం మీకు తన కర్తవ్యాన్ని నెరవేర్చాల్సిన సమయం వచ్చింది. మీ కలలు ఎల్లప్పుడూ మా వైఫల్యాల కన్నా ఉన్నతంగా నిలవాలి' అని పేర్కొన్నారు. జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న నీట్ వ్యతిరేక నిరసనలకు రాజకీయ, సామాజిక వర్గాల నుంచి మద్దతు పెరుగుతున్న నేపథ్యంలో కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు, విద్యావిధానం, ప్రవేశ పరీక్షలపై జాతీయ స్థాయిలో చర్చ మళ్లీ వేడెక్కుతోంది.

# దేశ సమస్యలపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### ఎప్పటికప్పుడు స్పందించడం అలవర్చుకోవాలి

### దేశం కోసం సోనం వాంగ్‌చుక్ పోరాటం అభినందనీయం

### ఎక్స్ వేదికగా నటి మంచు లక్ష్మి పోస్ట్



**హైదరాబాద్,జులై 23:** దేశంలో జరుగుతున్న సామాజిక, ప్రజా సమస్యలపై ప్రతి పౌరుడు బాధ్యతగా స్పందించాలని ప్రముఖ నటి, నిర్మాత మంచు లక్ష్మి పిలుపునిచ్చారు. మనకెందుకులే అనే నిర్లక్ష్య ధోరణిని విడిచిపెట్టి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్కరూ తమ స్వరం వినిపించాలని ఆమె కోరారు. తాజాగా రాజ్యాంగ హక్కుల కోసం ఆందోళన చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్కు మద్దతుగా మంచు లక్ష్మి సోషల్ మీడియాలో ఓ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో దేశంలో జరుగుతున్న పరిణామాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ప్రజల్లో సామాజిక బాధ్యత పెరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దేశంలో కీలకమైన సమస్యలు ఎదురవుతున్నప్పుడు చాలామంది వాటిని తమకు సంబంధం లేని విషయాలుగా భావించి మౌనం పాటిస్తున్నారని అన్నారు. కానీ అలాంటి వైఖరి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా ఉద్యమాల్లో పాల్గొనాల్సిన అవసరం లేకపోయినా, కనీసం సమస్యలపై మాట్లాడటం, చర్చించడం, సోషల్ మీడియా ద్వారా స్పందించడం కూడా ఒక బాధ్యతాయుతమైన పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. సోనమ్ వాంగ్‌చుక్ వంటి వ్యక్తులు ప్రజల హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి న్యాయం జరగాలని తాను కోరుకుంటున్నానని మంచు లక్ష్మి తెలిపారు. ఆయన ఆశయాలను తాను గౌరవిస్తున్నానని, సమాజ ప్రయోజనాల కోసం పోరాడే వ్యక్తులకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే రాజకీయాలపై విమర్శలు చేయడం కంటే, దేశ భవిష్యత్తు, రాబోయే తరాల సంక్షేమం కోసం బాధ్యతతో స్పందించడం ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను చూస్తూ నిశ్శబ్దంగా ఉండటం తనను బాధిస్తోందని, సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మంచు లక్ష్మి విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె సందేశానికి పలువురు నెటిజన్లు మద్దతు తెలుపుతూ, ప్రజా సమస్యలపై అవగాహన పెంచే ప్రయత్నాలను అభినందిస్తున్నారు. సమాజంలో జరుగుతున్న అంశాల పై స్పందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె చేసిన పిలుపు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# జనరల్ న్యూస్

## భగవద్గీత 4వ అధ్యాయం పారాయణం చేస్తే పాపాలు తొలగుతాయా రేగి చెట్లుగా మారిన అప్సరసలకు శాపవిమోచనం ఎలా కలిగింది?



: శ్రీకృష్ణ పరమాత్మ మానవాళికి అందించిన దివ్య సందేశం భగవద్గీత. కురుక్షేత్ర సంగ్రామంలో నిర్వేదంతో ఉన్న అర్జునునికి కర్తవ్య బోధ చేస్తూ శ్రీకృష్ణుడు ప్రవచించిన దివ్య ప్రవచనమే భగవద్గీత! భగవద్గీతలోని ప్రతి అక్షరం పుణ్యప్రదమైనదే. విశేషించి గీతలోని నాల్గో అధ్యాయం విశేష ఫలదాయకం. ఘోరమైన శాపాలను కూడా తొలగించే శక్తి ఈ పారాయణకు ఉంది. భగవద్గీతలోని నాలుగో అధ్యాయం పారాయణం వల్ల కలిగే ఫలం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఈ పారాయణం మహిమాన్వితం**

భగవద్గీతలోని పరమ పవిత్రమైన నాలుగో అధ్యాయం గురించి, ఈ అధ్యాయం పారాయణ గురించి పద్మ పురాణంలో ఈ విధంగా వివరించి ఉంది. అదేంటో చూద్దాం.

**భరతుని కథ**

పూర్వం వారణాసిలోని విశ్వేశ్వరుని ఆలయంలో భరతుడు అనే మహ నీయుడు భగవద్గీత నాలుగో అధ్యయనాన్ని ప్రతినిత్యం శ్రద్ధాభక్తులతో పారాయణం చేస్తూ ఉండేవాడు. ఆ పారాయణ ఫలంగా అతడు పవిత్రుడై, కష్టనష్టాలను, సుఖదుఃఖాలను సమభావంతో స్వీకరిస్తూ, సమబుద్ధితో అనుభవిస్తూ ఉండేవాడు. ఒకసారి ఆతడికి మహాత్ములను సందర్శించాలనే కోరిక కలిగి వారు నివసించే ప్రదేశాలు వెతుక్కుంటూ పర్యటనకు బయల్దేరాడు.

**కన్యలుగా మారిన రేగుచెట్లు**

ఒకరోజు భరతుడు ప్రయాణం చేసే మార్గంలో ఒక చోట సంధ్యా సమయం కాగా అక్కడున్న రెండు పెద్ద రేగి చెట్ల కింద విశ్రమించి, నిత్యం తాను పారాయణ చేసే భగవద్గీత నాలుగో అధ్యాయాన్ని ప్రతి రోజు మాదిరి పారాయణ చేశాడు. బయల్దేరే సమయంలో తన ముందు రాలిన రెండు రేగి పండ్లను తన సంచిలో వేసుకుని బయల్దేరాడు. అయితే ఇక్కడ ఒక చిత్రం జరిగింది. ఆ రెండు రేగి చెట్లూ ఐదు రోజుల్లో ఎండిపోయాయి. వాటిలోని జీవులు ఒక ఇంట ఇద్దరు బాలికలుగా జన్మించారు. అంతేకాదు వారికి పూర్వ జన్మ జ్ఞానం కలిగింది. ఒకమారు ఏదో పని మీద వెళ్తున్న భరతుడు మరో ఊరిలో ఉన్న వారి ఇంట విడిది చేశాడు. వారు భరతునికి అర్ఘ్యపాద్యాదులిచ్చి తమ పూర్వ జన్మ వృత్తాంతం ఆయనకు ఇలా చెప్పసాగారు.

**కన్యల పూర్వజన్మ వృత్తాంతం**

ఒకప్పుడు గోదావరీ తీరాన సత్యతవుడు అనే యోగిపుంగవుడు ఘోర తపస్సు చేస్తూ ఉండేవాడు. ఇంద్రుడు అతడి తపస్సుకు భయపడి తనకు పదవీ భంగం కలుగుతుందేమోనని ఇద్దరు అప్సరసలను ఆ సత్యతవుని తపస్సు భంగం చేయడానికి పంపాడు. తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు వారు సత్యతవుడు తపస్సు చేస్తున్న ప్రదేశానికి చేరుకుని తపస్సుకు భంగం కలిగించేందుకు ప్రయత్నించారు.

**అప్సరసలను శపించిన మహర్షి**

అప్పుడు సత్యతవుడు కోపించి వారిద్దరినీ గంగా తీరంలో రేగి చెట్లు కమ్మని శపించాడు. దానితో వారిరువురూ తాము తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు అక్కడకు వచ్చామని శాప విమోచనం కలిగించమని కోరారు. దానితో ఆయన శాంతించి, భరతుడనే మహనీయుడు మీ చెట్ల నీడన కూర్చుండి భగవద్గీత నాలుగో అధ్యాయం పారాయణ చేసినప్పుడు అది విని మీరు పూర్వజన్మ జ్ఞానం కలిగిన బాలికలుగా జన్మిస్తారు. మీ వృత్తాంతాన్ని భరతునికి చెప్పి ప్రతి రోజు పారాయణ చేస్తుంటే, క్రమంగా మీరు మీ నిజ స్వరూపాలు పొంది స్వర్గానికి చేరుకోగలరని శాపవిమోచనం వివరించాడు.

భరతునికి ప్రణమిల్లిన అప్సరసలు

అప్పుడు ఆ బాలికలు భరతునితో "ఓ మహానుభావా! మీరు రేగి చెట్లుగా ఉన్న మా నీడన చేరి నాలుగో అధ్యాయం పారాయణ చేశారు. అది విన్న కొద్ది రోజులకు మేము ఆ రూపాన్ని వదలి ఇలా బాలికలుగా మారాం అని చెప్పి ఆయనకు ప్రణమిల్లారు. ఆ తర్వాత వారు నిత్యం భగవద్గీతలోని నాలుగో అధ్యాయం పారాయణ చేసి ఆ పుణ్యఫలంతో తిరిగి అప్సరసలుగా మారి ఇంద్ర లోకం వెళ్లిపోయారు. ఇలా భగవద్గీత నాలుగో అధ్యాయాన్ని పఠించినవారు మానవులైనా, వృక్షాదులైనా దోష విఅప్పుడు సత్యతవుడు కోపించి వారిద్దరినీ గంగా తీరంలో రేగి చెట్లు కమ్మని శపించాడు. దానితో వారిరువురూ తాము తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు అక్కడకు వచ్చామని శాప విమోచనం కలిగించమని కోరారు. దానితో ఆయన శాంతించి, భరతుడనే మహనీయుడు మీ చెట్ల నీడన కూర్చుండి భగవద్గీత నాలుగో అధ్యాయం పారాయణ చేసినప్పుడు అది విని మీరు పూర్వజన్మ జ్ఞానం కలిగిన బాలికలుగా ముక్తి పొందుతారు అని పద్మ పురాణం నాలుగో అధ్యాయాన్ని పారాయణ చేసి సకల శుభాలు పొందుదాం.జై శ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసి చాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!





సృ ష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్రతో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదంశనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## ఉల్లిపాయతో ఏడుపు: ఇది సెంటిమెంట్ కాదు సైన్స్!



ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు పెద్దలు. తక్కువ క్యాలరీలు, విటమిన్లు, మినరల్స్, యాంటీ-ఆక్సిడెంట్లతో నిండి ఉండే ఉల్లిపాయ వంటలకు రుచిని, మనకు ఆరోగ్యాన్ని రెండింటినీ ఇస్తుంది. కూరలు, సలాడ్లు, ఆమ్లెట్లు.. ఉల్లి కలిస్తేనే ఈ వంటలకు అసలైన రుచి! అందుకే మన వంటింట్లో దీనికి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది.

అయితే అదే వంటింట్లో రోజూ జరిగే అతిపెద్ద సెంటిమెంట్ డ్రామా ఏదైనా ఉందంటే... అది ఉల్లిపాయ కోయడమే! ఎంతటి గుండె ధైర్యం ఉన్నవారైనా సరే, చేతిలో చాకు పట్టి ఉల్లిపాయ ముక్కలు చేయడం మొదలుపెడితే చాలు... కళ్లవెంట నీళ్లు కారాల్సిందే. సినిమా సెంటిమెంట్ సీన్లకైనా ఏడవని వాళ్లు కూడా, ఉల్లిపాయ ముందు మోకరిల్లాల్సిందే.

శతాబ్దాల క్రితమే షేక్స్పియర్ సైతం తన 'ఆంటోనీ అండ్ క్లియోపాత్రా' నాటకంలో ఉల్లిపాయ తెచ్చే కన్నీళ్ల బాధను ప్రస్తావించారు. అయితే, ఈ కన్నీళ్ల వెనుక ఎలాంటి సెంటిమెంట్ లేదు, కేవలం సైన్స్ మాత్రమే ఉంది! ఉల్లిపాయను కోసినప్పుడు అది మన కళ్లపై డిక్లేర్ చేసే ఓ చిన్న 'కెమికల్ వార్' (జష్ట్రవఎఋఝౕశ్రీ ఝుతీ) వల్లే మనకు తెలియకుండానే ఏడుపు వచ్చేస్తుంది.

ఇంతకీ ఉల్లిపాయను కోయగానే కళ్లలో నీళ్లు ఎందుకు తిరుగుతాయి? అంటే.. దీని వెనుక ప్రకృతి ప్రసాదించిన ఒక అద్భుతమైన 'సెల్ఫ్ డిఫెన్స్' (ఆత్మరక్షణ) రహస్యం దాగి ఉంది. దీని గురించి వివరంగా తెలుసుకుందాం రండి.

ఉల్లి ఆత్మరక్షణ వ్యవస్థ: ఉల్లిపాయలు భూమి అడుగున పెరుగుతాయి. అక్కడ మట్టిలో ఉండే ఎన్నో పురుగులు, జీవులు వీటిని ఆహారంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తుంటాయి. ఈ దాడి నుంచి తట్టుకోవడానికి ఉల్లిపాయల్లో ప్రకృతి సిద్ధంగా ఒక అంతర్గత రక్షణ వ్యవస్థ ఉంటుంది.ఈ రక్షణ వలయం ఎలా పనిచేస్తుంది?: ఉల్లిపాయ మొక్క కణాల (గ్రాశ్రీఖ జవశ్రీశ్రీం) లోపల వేర్వేరు గదులు ఉంటాయి. ఇందులో ఒక వైపు ఒక ప్రత్యేకమైన ఎంజైమ్ (జుఅఓఎవవ) ఉంటే, మరో వైపు ఒక ప్రత్యేకమైన అమినో యాసిడ్ (ూఎఅఅశ ఖఏఅఎ) దాగి ఉంటుంది.మనం ఉల్లిపాయను కత్తితో కోసినప్పుడు (లేదా ఏదైనా కీటకం దాన్ని కొరికినప్పుడు) ఆ కణాలు ఒక్కసారిగా బద్దలవుతాయి. దాంతో వేర్వేరు గదుల్లో విడిగా ఉన్న ఎంజైమ్, అమినో యాసిడ్ ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. ఈ కలయిక వల్ల ఒక రకమైన 'సల్ఫర్ సమ్మేళనం' ఎందుకు వస్తాయి?: గాల్లోకి విడుదలైన ఈ సల్ఫర్ సమ్మేళనం వాయు రూపంలో ప్రయాణించి నేరుగా మన కళ్లను చేరుకుంటుంది. ఇది కంటిపై ఉండే పొరను తాకగానే కళ్లల్లో మంట పుడుతుంది. ఆ మంట నుంచి కళ్లను రక్షించుకోవడానికి మన మెదడు వెంటనే స్పందించి, కన్నీళ్లను ఉత్పత్తి చేయమని కంటి గ్రంథులను ఆదేశిస్తుంది. దాంతో కళ్ల నుంచి నీళ్లు కారడం మొదలవుతుంది.దీనివల్ల కంటికి ఏమైనా నష్టం వాటిల్లుతుందా?: ఉల్లిపాయలు కోసేటప్పుడు వచ్చే కన్నీళ్లు, కళ్లల్లో పుట్టే మంట వల్ల కంటికి ఏమైనా శాశ్వత నష్టం జరుగుతుందా? అని చాలామంది వంట చేసేటప్పుడు ఆందోళన చెందుతుంటారు. కానీ, శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఈ మంట, కన్నీళ్లు తాత్కాలికం మాత్రమే. ఉల్లిపాయ నుంచి విడుదలయ్యే అస్థిర సమ్మేళనం మన కంటికి ఒక స్వల్ప అసౌకర్యాన్ని కలిగిస్తుంది. దీనివల్ల మన శరీరం తక్షణమే స్పందించి, తన సహజ రక్షణ వ్యవస్థ అయిన 'రిఫ్లెక్స్ టియరింగ్' (=వటశ్రీవఞ ముతీఅఅస్త్ర)ను ఆన్ చేస్తుంది. అంటే, ఆ ఘాటైన పదార్థాన్ని కంటి నుంచి బయటకు పంపించడానికి కన్నీళ్లను వేగంగా ఉత్పత్తి చేసి కళ్లను క్లీన్ చేస్తుంది. ఆ సమయంలో కొంత ఇబ్బందిగా అనిపించినప్పటికీ, దీనివల్ల కంటికి లేదా కంటి పొర (జశీతీఅము)కు ఎటువంటి శాశ్వత నష్టం జరగదని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.మనకు కన్నళ్లు తెప్పించే ఉల్లి 'రసాయనాలు' ఇవే:లాక్రిమేటర్ (): ఎలాంటి ఎమోషన్స్ (భావోద్వేగాలు) లేకుండానే మన కంటి గ్రంథులను ప్రేరేపించి, నిరంతరంగా కన్నీళ్లు వచ్చేలా చేసే పదార్థాన్ని 'లాక్రిమేటర్' అంటారు. ఉల్లిపాయలలో ఉండే 'అల్లీల్ సల్ఫైడ్' వంటి సల్ఫర్ సమ్మేళనాల వల్లే ఈ ప్రభావం కనిపిస్తుంది. ఇది వెల్లుల్లి, ఉల్లికాడల్లో (కూడా ఉంటుంది.అమైనో ఆమ్లం (: ఉల్లిపాయ కణాలలో ఉండే ఈ ఆర్గానిక్ సమ్మేళనమే (ఇందులో ఒక అమైనో గ్రూప్, కార్బాక్సిల్ గ్రూప్ ఉంటాయి) కన్నీళ్లు తెప్పించే రసాయన చర్యకు ప్రధాన మూలం. ప్రకృతిలో ఇలాంటి 80కి పైగా విభిన్న సైడ్ గ్రూప్స్ ఉండగా, వీటిలో 20 కంటే ఎక్కువ అమైనో ఆమ్లాలు ప్రోటీన్లను ) తయారుచేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయిఎంజైమ్ : ఇది ఉల్లిపాయ కణాలలో ఉండే ఒక రకమైన బయోలాజికల్ ప్రోటీన్. మనం ఉల్లిపాయను కోసినప్పుడు, ఈ ఎంజైమ్ ఒక 'జీవరసాయన ఉత్ప్రేరకం' )లా పనిచేసి, అమైనో ఆమ్లంతో జరిగే రసాయన చర్యను వేగవంతం చేస్తుంది. తద్వారా క్షణాల వ్యవధిలోనే కన్నీళ్లు తెప్పించే వాయువు గాల్లోకి విడుదలవుతుంది. ఉత్ప్రేరకం/క్యాటలిస్ట్ (అంటే?: రసాయన శాస్త్రంలో ఒక రసాయన చర్య జరిగే వేగాన్ని పెంచే పదార్థాన్ని ఉత్ప్రేరకం అంటారు. ఇక్కడ ఉల్లిపాయలోని ఎంజైమ్ సరిగ్గా ఇదే పని చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియలో ఆ ఎంజైమ్ స్వయంగా ఎటువంటి మార్పునకు లోనవకుండా, రసాయన చర్య వేగాన్ని ం పెంచి కన్నీళ్లకు కారణమవుతుంది.

## పూజలో కలశాన్ని ఎందుకు ప్రతిష్ఠిస్తారు? త్రిమూర్తుల నివాసంగా భావించే కలశం వెనుక ఉన్న ఆధ్యాత్మిక అంతరార్థం ఇదే!

హిందూ పూజలు, వ్రతాలలో కలశానికి అత్యంత పవిత్రమైన, విశిష్టమైన స్థానం ఉంది. సకల దేవతలను, సానుకూల శక్తులను పూజా స్థలానికి ఆహ్వానించడానికి కలశ స్థాపన చేస్తారు. హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు, వ్రతాలు నిర్విఘ్నంగా జరగడం కోసం కలశాన్ని ఆరాధిస్తారు. అసలు శుభకార్యాల్లో, పూజలు, వ్రతాల్లో కలశాన్ని ఆరాధించడంలో ఉన్న అంతరార్థం ఏంటి, కలశం విశిష్టత గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**త్రిమూర్తుల నివాసం**

పూజా కార్యక్రమాల్లో కలశ స్థాపన అనేది సకల దేవతలను ఆహ్వానించడానికి సంకేతం. హిందూ సంప్రదాయంలో ఏ పూజ చేసినా, ఏ శుభకార్యం జరిగినా కలశం తప్పనిసరిగా ఉంటుంది. కలశం ఉంటేనే ఆ పూజకు ఒక ప్రత్యేకమైన పవిత్రత వస్తుంది. కలశం విశ్వానికి, సృష్టికి చిహ్నం.

**త్రిమూర్తుల నివాసం**

"కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః ।మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాః స్మృతాః అని మన పురాణాలలో వివరించి ఉంది. అంటే కలశం ముఖంలో విష్ణువు, కంఠంలో రుద్రుడు, మూలభాగం అంటే అడుగున బ్రహ్మ దేవుడు, కలశం మధ్యలో మాతృగణాలు కొలువై ఉంటారని శాస్త్రం చెబుతోంది. అందుకే కలశాన్ని త్రిమూర్తుల ఓగా ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి.

**గంగేచ యమునే చైవ**

పూజ ఏదైనా ఆరంభంలో కలశాన్ని స్థాపించిన అందులో జలాన్ని నింపడం సంప్రదాయం. కలశంలో ఉండే నీరు విశ్వానికి, ప్రాణాధారానికి ప్రతీక. కలశంలో నింపే జలం గంగాజలంతో సమానమైన పవిత్రత కలిగి ఉంటాయి. అందుకే కలశంలో నీరు పోసేటప్పుడు "గంగే చ యమునే చైవ గోదావరీ సరస్వతీ ।నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు" అనే మంత్రాన్ని జపించాలి. దీనర్థం ఏమిటంటే ఓ పవిత్ర నదులైన గంగా, యమునా, గోదావరి, సరస్వతి, నర్మదా, సింధు,



కావేరీ నదులారా! దయచేసి ఈ కలశంలోని జలాల్లో ప్రవేశించి ఈ నీటిని పవిత్రం చేయండి" అని సమస్త పుణ్య నదులను ప్రార్థిస్తూ కలశంలోనికి ఆహ్వానించడం.

**కలశానికి ఆధ్యాత్మిక శక్తి ఇలా వస్తుంది**

కలశ స్థాపన చేసేటప్పుడు ముందుగా వెండి, రాగి లేదా ఇత్తడి చెంబులో నీటిని నింపి, ఆ నీటిలోకి సమస్త పుణ్య నదులను ఆవాహన చేసి పవిత్రతను చేకుర్చాలి. అనంతరం కలశం పైన కొబ్బరికాయను ఉంచి, దాని చుట్టుతా మామిడాకులు అమర్చాలి.

**పూర్ణత్వానికి సంకేతం**

కలశంలో నీరు ప్రాణశక్తి, పైన ఉంచిన కొబ్బరికాయ దైవత్వానికి, మామిడాకులు ప్రకృతికి చిహ్నాలు. ఈ మూడింటి సంగమం సంపూర్ణతకు ప్రతీక! సమస్త విశ్వాన్ని ఒకే పాత్రలో ఆవిష్కరించడమే కలశం విశిష్టత!

**ప్రతికూలతలు పారద్రోలే కలశం**

శుభకార్యాలు, పూజలు, దైవిక సంబంధిత కార్యక్రమాలు, వ్రతాలు సందర్భంగా కలశాన్ని స్థాపించడం వెనుక దైవిక రహస్యం ఉంది. అదేమిటంటే ఒకసారి కలశాన్ని స్థాపించగానే ఆ ప్రదేశంలో ఉన్న ప్రతికూల శక్తులు తొలగి, సానుకూల శక్తులు పెరుగుతాయి. అంతేకాదు నిగూఢమైన దైవిక శక్తి కూడా ఆ ప్రాంతంలో సంతరించుకుంటుంది. ఈ శక్తులు శుభకార్యాలు నిర్విఘ్నంగా జరగడానికి తోడ్పడుతాయి. అందుకే శుభకార్యాల్లో కలశ స్థాపన అత్యంత ఆవశ్యకమైన కార్యక్రమం.

**పూజ పూర్తయ్యాక కలశాన్ని ఏం చేయాలి?**

శుభకార్యాల్లో ప్రధాన పాత్ర పోషించే కలశాన్ని పూజ పూర్తయ్యాక ఏమి చేయాలి అనే సందేహం చాలా మందికి ఉంటుంది. పూజ మొత్తం పూర్తయ్యాక మంత్రశక్తితో పవిత్రమైన కలశంలో జలాన్ని అందరిమీద సంప్రోక్షణ చేయాలి. అంటే ఆ నీటిని అందరి శిరసు మీద చల్లుకోవాలి. మిగిలిన నీటిని తులసి మొక్కలో పోయాలి. కలశం పైన ఉంచిన కొబ్బరికాయను వినాయకుడి ముందు పగులగొట్టి ఆ ప్రసాదాన్ని అందరు స్వీకరించాలి.ఈ విధంగా పూజలో ఉపయోగించిన కలశాన్ని సద్వినియోగం చేసినప్పుడే చేసిన పూజకు సార్థకత చేకూరుతుంది. పూజాఫలం సంపూర్ణంగా లభిస్తుంది. మన పూజల్లో కలశానికి ఇంతటి ప్రాధాన్యత ఉంది కనుకే అనాదిగా కలశం మన సంప్రదాయంలో భాగంగా కొనసాగుతోంది. ఈ పూజా కలశాన్ని గౌరవించడం మన ఆచార వ్యవహారాలను గౌరవించడమే!

**శుభం భూయాత్!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర
## విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

- తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దళితరత్న మేకల శ్యామ్ మాదిగ



**ఇల్లందు న్యూస్:-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,నీట్ (నీట్ ) పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన అత్యంత తీవ్రమైన కుంభకోణమని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ పేర్కొన్నారు.
దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిన ఈ ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
నీట్ పరీక్ష దేశంలో వైద్య విద్యలో ప్రవేశాలకు అత్యంత కీలకమైన పరీక్షగా ఉన్న నేపథ్యంలో, పేపర్ లీకేజీ వంటి ఘటనలు పేద, మధ్య తరగతి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కలలను ఛిద్రం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ బీజేపీకి చెందిన కేంద్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ఆయన చేశారు.
ఈ కుంభకోణంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని సమగ్ర, నిష్పాక్షిక, పారదర్శక విచారణ జరిపించాలని కోరారు.
పేపర్ లీకేజీ వెనుక ఉన్న అసలు సూత్రధారులు, దళారులు, అధికార యంత్రాంగంలో ప్రమేయం ఉన్న వ్యక్తులు ఎవరైన సరే వారందరినీ గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
నీట్ పేపర్ లీకేజీ వల్ల ఆందోళనకు గురైన విద్యార్థులకు మద్దతుగా నిలిచి వారి సమస్యలను దేశ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పట్ల ఢిల్లీ పోలీసుల వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మేకల శ్యామ్ మాదిగ పేర్కొన్నారు.
ప్రజల తరఫున మాట్లాడే ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేసే చర్యలు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచివి కావని అన్నారు.
విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం వ్యక్తం చేస్తున్న ఆందోళనలను ప్రభుత్వం గౌరవించాల్సిన అవసరం ఉందని, సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు.
విద్యార్థుల హక్కులను పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే భావన దేశ వ్యాప్తంగా వ్యక్తమవుతోందన్నారు.
ఇకపై దేశంలో నిర్వహించే అన్ని పోటీ పరీక్షల విషయంలో అత్యున్నత భద్రతా ప్రమాణాలు అమలు చేసి, పేపర్ లీకేజీలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడే పరిస్థితి రాకుండా చట్టాలను మరింత కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు.
దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ ఎమ్మార్పీఎస్ వారి పక్షాన నిలిచి పోరాటం కొనసాగిస్తుందని మేకల శ్యామ్ మాదిగ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై
## ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాలి



**రుద్రంపూర్:**
మాతా-శిశు ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం రామవరం మాతా-శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణ, ఓపీ విభాగం, ప్రసూతి వార్డులు, లేబర్ రూమ్, శిశు వార్డు, ఔషధ నిల్వ గది, ఇతర విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న చికిత్సపై వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితి, వారికి నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, పోషకాహార సదుపాయాలు, ప్రసవాల సంఖ్య తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అనంతరం ఆస్పత్రిలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, రోగుల నమోదు వివరాలు, ప్రసవాల రికార్డులు, మందుల నిల్వలు, విధి నిర్వహణ రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదును క్షుణ్ణంగా తనిఖీ చేసి, విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి పేరు, బాధ్యతల గురించి తెలుసుకున్నారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగిని ఆప్యాయంగా పలకరించి, అవసరమైన వైద్య సేవలను ఎలాంటి ఆలస్యం లేకుండా అందించాలని వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి సూచించారు.
గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం రోగుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ఆస్పత్రి పరిశుభ్రతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, నర్సులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు

# ఇల్లందు సుభాష్ నగర్ లో జరుగుతున్న మండల స్థాయి
## శిక్షణ తరగతులను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

**ఇల్లందు న్యూస్:-**
ఇల్లందు లోని సుభాష్ నగర్ జడ్పిహెచ్ఎస్ లో జరుగుతున్న (ఎఫ్ ఎల్ ఎన్) మండల స్థాయి శిక్షణ తరగతులను జిల్లా విద్యా శాఖ అధికారిణ. వాసంతి సందర్శించి పలు సూచనలు చేశారు.
ప్రతి పాఠశాల లో ఎఫ్ ఎల్ ఎన్ గైడ్లెన్స్ ను అమలు చేయాలనీ కోరారు.ఎఫ్ ఎల్ ఎన్ లోని సామర్థ్యాలు 100% పిల్లలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.
ఏ విద్యాంజలి పోర్టల్ లో పాఠశాలకు సంబంధించి, కావాల్సిన రిక్విర్మెంట్స్ పోర్టల్ లో నమోదు చేస్తే కొన్ని సంస్థలు వాటిని స్వచ్ఛందంగా అందిస్తాయని తెలిపారు.
ప్రతి పాఠశాలనందు తప్పనిసరిగా "కిచెన్ గార్డెన్" ఉండాలని, తగిన ఖాళీ స్థలం లేకుంటే కనీసం 2 కరివేపాకు మొక్కలు, 2 మునగ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఎండిఎం మెనూ పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని కోరారు. ఎఫ్ ఎల్ ఎన్ లో ప్రతి పాఠశాల 80% పురోగతి సాధించాలని కోరారు.



ప్రతి ప్రాథమిక పాఠశాలలో వెనుక పడిన విద్యార్థులను గుర్తించి రేమిడియేషన్ కార్యక్రమం అమలును ఆదేశించారు. ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటేటివ్ స్కూల్స్ 100% పురోగతి సాదించేలా కృషి చేయాలని, అందుకోసం మండల రిసోర్సు పర్సన్స్, మండల విద్యా శాఖ, జిల్లా విద్యా శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటూ, నిరంతర సలహా - సూచనలు అందిస్తారని తెలియజేశారు.
ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులందరూ బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధన చేయాలని కోరారు.

ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటేటివ్ స్కూల్స్ కి 2026-27 ప్రగతి పరిశీలన ఆధారంగా ఒక్కో పాఠశాలకు రూ: 1,00,000 నుండి 10,00,000 వరకు ప్రోత్సాహకాలు తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ వారు అందిస్తారని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమలో మాధవరావు
ఇల్లందు మండల విద్యాశాఖాధికారి మాచర్ల ఉమ శంకర్, మండల రిసోర్స్ పర్సన్స్ ఎల్. రాందాస్, శ్రీను వీరన్న, సత్తులాల్, మండల విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో పోలీసుల
## 'నాకా బందీ'



**జూలూరుపాడు:**
అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, నేరాల నివారణతో పాటు రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా జూలూరుపాడు పోలీసులు గురువారం విస్తృత తనిఖీలు చేపట్టారు.

మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై పోలీసు అధికారులు వాహనాలను నిలిపి ముమ్మరంగా 'నాకాబందీ' నిర్వహించారు.

?జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్, అదనపు ఎస్ఐ మనీషా, పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆ మార్గంలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను పోలీసులు నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు, ఎలాంటి అనుమతులు లేకుండా తిరుగుతున్న వాహనదారులను గుర్తించి వారికి జరిమానాలు విధించారు.
?అనంతరం అధికారులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రయాణాల్లో తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.
ఈ నాకాబందీ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ఇస్రోలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశం..
## అర్హతలు, దరఖాస్తు వివరాలివే

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో (ద ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్)లో ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఉంది. ఇస్రో.. ప్రపంచంలోనే అత్యుత్తమ అంతరిక్ష పరిశోధనా సంస్థల్లో ఒకటి. అనేక విజయాలు సాధించింది. ఇలాంటి సంస్థకు పని చేయడం అంటే దేశానికి సేవ చేయడమే అని భావించే వారు ఎందరో. అలాంటివారి కోసం ఒక అవకాశం కల్పిస్తోంది ఇస్రో. ఈ సంస్థలో ఇంటర్న్‌షిప్ చేసేందుకు ఔత్సాహిక యువత నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సుల్లో డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారికి ఇందులో అవకాశం కల్పిస్తోంది. కనీసం 60 శాతం మార్కులు ఉన్నవారు లేదా సీజీపీఏలో 10కి 6.32 శాతం వచ్చిన వారు అర్హులు. భారతీయులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఇస్రోకు సంబంధించిన అనేక యూనిట్లలో, వివిధ విభాగాల్లో ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక్కడ పని చేసిన వారికి సర్టిఫికేషన్ లభిస్తుంది. ఇది భవిష్యత్తులో ఇతర సంస్థల్లో ఉద్యోగాలకు, ఉన్నత చదువులకు ఉపయోగపడుతుంది. అయితే, ఈ ఇంటర్న్‌షిప్‌నకు సంబంధించి ఎలాంటి పారితోషికం ఉండదు.
పైగా వసతి, భోజన ఖర్చులు విద్యార్థులే భరించుకోవాలి.
ఇటీవలి కాలంలో ఇస్రోలో అనేకమంది సైంటిస్టులు రాజీనామా చేస్తున్నారు. వారిలో ఉన్నత విభాగాల్లో పని చేస్తున్న సీనియర్లు కూడా ఉన్నారు.
వరుసగా సైంటిస్టులు రాజీనామా చేస్తుండటం




సంచలనంగా మారింది. దీంతో ప్రస్తుతం ఇస్రోలో భారీగా ఖాళీలున్నట్లు తెలుస్తోంది. పదింట మూడు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొత్తం 20,269 పోస్టులకుగాను ప్రస్తుతం 5,632 ఉద్యోగాలు ఖాళీ ఉన్నట్లు సమాచారం. ఇస్రోలో ఈ స్థాయిలో సిబ్బంది కొరత ఉండటం రెండున్నర దశాబ్దాల తర్వాత ఇదే మొదటిసారి.
2001-2002లో ఇక్కడ 14,847 మంది పని చేశారు. ఇస్రోలో ఇంటర్న్‌షిప్ పూర్తి వివరాల కోసం సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

## మహాధర్నాను విజయవంతం చేయాలి




**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్దశంకరంపేట(మెదక్):** వచ్చే నెల ఆగస్ట్ 1న హైదరాబాద్లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని తపస్ మండల అధ్యక్షుడు ఎన్. సత్యకుమార్ కోరారు. గురువారం తపస్ ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ప్రభుత్వం జీఓ.నంబర్ 25ను సవరించాలని, పెండింగ్ పీఆర్సీ నివేదికను ప్రకటించి 51 శాతం ఫిట్మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు సచిన్, లక్ష్మన్, కాశీరాంరాథోడ్, జాదవ్ తదితరులున్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ రైల్వే లైన్ సాధించేంతవరకు పోరాడాలి

**ఎం సిపిఐ యూ కేంద్ర కమిటీ సభ్యులు వరి కుప్పల వెంకన్న పిలుపు**

**సూర్యాపేట** కేంద్ర ప్రభుత్వం శంషాబాద్ నుండి సూర్యాపేట మీదుగా చెన్నై వరకు రైల్వే లైను వేస్తామని మొదట ప్రకటించిన జీవోను అమలు చేయాలని ఎం సిపిఐ యూ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో షేక్ నజీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు మూడుసార్లు.1971.1984.1991. సంవత్సరాలలో మిర్యాలగూడ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రజల అవసరాల నిమిత్తం పార్లమెంట్లో కొట్లాడి బీబీనగర్ నుండి రామన్నపేట చిట్యాల నల్లగొండ మిర్యాలగూడ మీదుగా నడికుడి వరకు రైలు మార్గాన్ని పోరాడి సాధించారని గుర్తు చేశారు. ప్రజలకు సాగునీరు తాగునీరు అందించాలని పరితపించి శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు1996 మార్చి6 తారీకున ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో తుంగతుర్తి తాలూకా తిరుమలగిరి ప్రగతి నగర్ పనిగిరి వద్ద శంకుస్థాపన చేయించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కాలువలు తీయించి నీళ్ళు తెప్పించిన ఘనత భీమిరెడ్డి నరసింహారెడ్డి గారిదని ప్రజలకు పత్రికా విలేకరులకు తెలిసినవి అని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు 42 మంది రైల్వే శాఖ మంత్రులు మారిన 8 మంది ఎంపీలు మారిన మన సూర్యాపేట ప్రజలు రైల్వే లైన్ను సాధించుకోలేకపోయినాము కేంద్ర ప్రభుత్వం




ప్రకటించిన శంషాబాద్ నుండి సూర్యాపేట మీదుగా చెన్నై వరకు ప్రకటించిన రైల్వే లైనును రాజకీయ పార్టీలకు అతీతంగా అందరము కలిసి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఏపూరి సోమన్న. శ్రీనివాస్. నలుగురి రమేష్. కందుకూరి మహేష్ .వేముల పెద నర్సయ్య. బచ్చు కోటయ్య. మోరపాక ఉగ్రయ్య. లింగంపల్లి రాజు. ఓంకార్. శ్రీరామోజు ఉమేష్. వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి సలపాలి



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్దశంకరంపేట(మెదక్):** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం అందరి బాధ్యత అని ఎంపీడీఓ క్రాంతికుమార్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బుజ్రాన్పల్లిలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సర్పంచ్ జైపాల్ గౌడ్తో కలిసి మొక్కలను నాటారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ చేపట్టాలని సూచించారు. ఇంటింటికి మొక్కల పంపిణీ పూర్తిచేయాలని గ్రామకార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ జాకీరాహుస్సేన్, ఏపిఓ సంతోష్కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేషం తదితరులున్నారు.

# విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల రైస్ మిల్లు పై మెరుపు దాడి



**సూర్యాపేట,జులై 23:** విశ్వసనీయ సమాచారం మేరకు, తేదీ 20.07.2026న నల్గొండ జిల్లా విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు సూర్యాపేట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారుల సంయుక్త బృందం సూర్యాపేట మండలం, బాలెంల గ్రామం లోని వజ్ర రైస్ కార్పొరేషన్ మరియు వజ్ర వికాస్ రైస్ మార్ట్ రైస్ మిల్లులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. తనిఖీల సందర్భంగా వజ్ర వికాస్ రైస్ మార్ట్ నుంచి ముదిగొండలోని సత్యసాయి రైస్ కార్పొరేషన్ పేరుతో భారత ఆహార సంస్థ (FCI)కు సరఫరా చేయాల్సిన బియ్యాన్ని లారీలలో లోడ్ చేస్తుండగా అధికారులు గుర్తించి వెంటనే నిలిపివేశారు. అనంతరం సంబంధిత లారీలు, బియ్యం నిల్వలు, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, లారీలతో పాటు బియ్యాన్ని స్వాధీనం (సీజ్) చేశారు. తదుపరి ఇరు రైస్ మిల్లులలో భౌతిక ధృవీకరణ (Physical Verification) నిర్వహించగా, రికార్డుల ప్రకారం నిల్వ ఉండవలసిన ధాన్యంతో పోల్చితే గణనీయమైన ధాన్యం కొరత ఉన్నట్లు గుర్తించారు. పరిశీలనలో వజ్ర రైస్ కార్పొరేషన్లో



11,073.054 మెట్రిక్ టన్నులు, వజ్ర వికాస్ రైస్ మార్ట్లో 18,114.834 మెట్రిక్ టన్నులు ధాన్యం కొరత ఉన్నట్లు తేలింది. దీంతో మొత్తం 29,187.888 మెట్రిక్ టన్నుల ధాన్యం కొరత నమోదైనట్లు అధికారులు నిర్ధారించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఈ కొరత విలువ సుమారు రూ.69 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సమక్షంలో పంచనామా నిర్వహించి, మిల్లులలో లభ్యమైన ధాన్యం, బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సంబంధిత రైస్ మిల్లులపై రికవరీ చర్యలు చేపట్టడంతో పాటు, సంబంధిత చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. స్వాధీనం చేసిన ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇతర అనుమతించబడిన రైస్ మిల్లులకు తరలించేందుకు జిల్లా మేనేజర్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ధాన్యం, బియ్యం నిల్వలు, కస్టమ్ మిల్లింగ్ ప్రక్రియలు మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ (రాణా)కు సంబంధించిన అంశాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది.

## హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అంటే ఏమిటి.. తగ్గేందుకు ఏం చేయాలి..



మనం ఇష్టమైన ఆహారం తిన్న తర్వాత ఛాతీలో మంట, గొంతు వరకు మంటగా అనిపించడం వంటి సమస్యలను చాలామంది తరచూ ఎదుర్కొంటుంటారు. దీనినే సాధారణంగా హార్ట్బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అంటారు. రోజువారీ ఆహారపు అలవాట్లే ఈ సమస్యను తగ్గించడంలోనూ, పెంచడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. కొన్ని ఆహారాలు కడుపులోని ఆమ్ల ప్రభావాన్ని తగ్గించి ఉపశమనం కలిగిస్తే, మరికొన్ని ఆహారాలు లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. అల్లం టీలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణాశయానికి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. ఇది జీర్ణవ్యవస్థలోని వాపులను తగ్గించి యాసిడ్ రిఫ్లక్స్ వచ్చే అవకాశాన్ని తగ్గిస్తుంది. అరటిపండు తక్కువ ఆమ్లత్వం కలిగిన పండు. ఇది అన్నవాహిక లోపలి పొరను రక్షిస్తూ మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని పెక్టిన్ అనే పీచు పదార్థం ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది.

**ఓట్ మీల్, పుచ్చకాయ..**

ఓట్మీల్ సంపూర్ణ ధాన్యాహారం. ఇది కడుపులోని అదనపు ఆమ్లాన్ని శోషించడంలో సహాయపడి హార్ట్బర్న్ లక్షణాలను తగ్గిస్తుంది. సోంపును తక్కువ ఆమ్లత్వం కలిగిన పదార్థంగా పరిగణిస్తారు. ఇది కడుపులోని అధిక ఆమ్ల ప్రభావాన్ని సమతుల్యం చేయడంలో ఉపయోగపడుతుంది. పుచ్చకాయ, తర్బూజా, హనీడ్యూ వంటి మెలన్ పండ్లలో క్షార స్వభావం ఎక్కువగా ఉంటుంది. ఇవి కడుపులోని పీహెచ్ స్థాయిలని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. వీటిలో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల కడుపు ఆమ్లం పలుచబడుతూ మంట తగ్గే అవకాశం ఉంటుంది. క్యామోమైల్ టీ సహజసిద్ధమైన ప్రశాంతతను కలిగించే లక్షణాలు కలిగి ఉంటుంది. ఒత్తిడి కారణంగా వచ్చే యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తగ్గించడంలో ఇది కొంత వరకు ఉపయోగపడుతుంది. చర్మం తొలగించిన తక్కువ కొవ్వు ఉన్న చికెన్ లేదా టర్కీ మాంసం జీర్ణం కావడానికి సులభంగా ఉండి కడుపుపై అదనపు భారం పడకుండా చేస్తుంది.

**అలోవెరా జ్యూస్..**

అలోవెరా జ్యూస్ సహజ శీతలకారిగా పనిచేస్తుంది. ఇది అన్నవాహికలోని వాపు, మంటను తగ్గించడంలో కొంత ఉపశమనం అందిస్తుంది. అలాగే కొన్ని ఆహారాలు హార్ట్బర్న్ను మరింత పెంచే అవకాశం ఉంటుంది. కాఫీలో ఉండే కెఫిన్ అన్నవాహిక దిగువ భాగంలోని కండరాన్ని సడలించి కడుపులోని ఆమ్లం పైకి రావడానికి కారణమవుతుంది. టమాటాల్లో సహజంగా సిట్రిక్, మాలిక్ ఆమ్లాలు ఎక్కువగా ఉండటం వల్ల కడుపు ఆమ్లత్వాన్ని పెంచి మంటను అధికం చేస్తాయి. చాక్లెట్లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో ఆహారం ఎక్కువసేపు కడుపులో ఉండి యాసిడ్ రిఫ్లక్స్ ప్రమాదం పెరుగుతుంది. కారం ఎక్కువగా ఉండే ఆహారాలు కొందరిలో జీర్ణక్రియను మందగించి కడుపులో అసౌకర్యాన్ని, మంటను పెంచుతాయి

**వీటిని తీసుకోవద్దు..**

ఉల్లిపాయల్లో ఉండే కొన్ని కార్బోహైడ్రేట్లు గ్యాస్, ఉబ్బరం కలిగించి కడుపుపై ఒత్తిడి పెంచుతాయి. దీంతో కడుపులోని ఆమ్లం పైకి వచ్చే అవకాశం ఉంటుంది. నారింజ, నిమ్మ, గ్రేప్ఫ్రూట్ వంటి సిట్రస్ పండ్లు అధిక ఆమ్లత్వం కలిగి ఉండటంతో ఇప్పటికే మంట ఉన్న అన్నవాహికను మరింత ఇబ్బంది పెడతాయి. మద్యం కడుపు లోపలి రక్షణ పొరను దెబ్బతీసి జీర్ణాశయాన్ని చికాకు పరచే అవకాశం ఉంటుంది.

# ఫైబర్ వల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలేంటి.. ఎంత మోతాదులో రోజూ తీసుకోవాలి..

ఫైబర్ శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలలో ఒకటి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, పేగుల ఆరోగ్యాన్ని కాపాడడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయినప్పటికీ చాలామంది రోజూ అవసరమైనంత ఫైబర్ తీసుకోలేకపోతున్నారు. రోజూ తినే అన్నంలో ఒక కప్పు పచ్చిబఠానీలను కలిపితే ఫైబర్, ప్రోటీన్ రెండింటినీ సులభంగా పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇలా ఒక కప్పు పచ్చిబఠానీలను కలపడం ద్వారా ఒక్క భోజనంలోనే సుమారు 10 గ్రాముల ఫైబర్, 8.6 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. ఈ కలయిక ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో తరచూ ఆకలి వేయడం తగ్గడంతోపాటు అనవసరంగా చిరుతిండ్లు తినే అలవాటు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా సమతుల్యంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల పేగుల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**రోజుకు ఎంత ఫైబర్ అవసరం..**

తాజా పచ్చిబఠానీలు అందుబాటులో లేకపోతే ఫ్రోజన్ గ్రీన్ పీస్ను కూడా ఉపయోగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. పోషక విలువల్లో పెద్దగా తేడా ఉండదని చెబుతున్నారు. అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఫర్ క్యాన్సర్ రీసెర్చ్ ప్రకారం, చాలా మంది పెద్దలకు రోజుకు సుమారు 30 గ్రాముల ఫైబర్ అవసరం. రోజువారీ ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేయడం ద్వారా ఈ లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చు. తెల్ల బ్రెడ్, తెల్ల బియ్యం, సాధారణ పాస్తాకు బదులుగా గోధుమ బ్రెడ్, బ్రౌన్ రైస్, క్వినోవా వంటి సంపూర్ణ ధాన్యాలను ఎంచుకోవడం వల్ల ప్రతి భోజనంలో ఫైబర్ పరిమాణం పెరుగుతుంది. కొనుగోలు చేసే సమయంలో ప్యాకెట్పై హోల్ గ్రెయిన్ ప్రధాన పదార్థంగా ఉందో లేదో పరిశీలించడం మంచిది. బీన్స్, కందిపప్పు, శనగలు వంటి పప్పుధాన్యాలను కూరలు, పులుసులు, సలాడ్లలో చేర్చడం ద్వారా కూడా ఫైబర్



తీసుకునే పరిమాణం గణనీయంగా పెరుగుతుంది.

**అల్పాహారంలో..**

ఉదయం అల్పాహారంలో ఓట్మీల్, స్మూతీలు లేదా పెరుగులో ఒక టేబుల్ స్పూన్ చియా గింజలు కలిపితే అదనపు ఫైబర్ లభిస్తుంది. ఆపిల్, బేరి, బంగాళాదుంప వంటి వాటిని సాధ్యమైనంత వరకు తొక్కతోనే తినడం మంచిది. అలాగే బాదం, పిస్తా, నూనె లేకుండా తయారు చేసిన పాప్కార్న్ వంటి ఆరోగ్యకరమైన చిరుతిండ్లు కూడా రోజువారీ ఫైబర్ అవసరాన్ని తీర్చడంలో సహాయపడతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

## ఇక వైరస్‌లు అన్నింటికీ ఒకే టీకా.. అభివృద్ధి చేస్తున్న శాస్త్రవేత్తలు.

ప్రపంచాన్ని వణికించిన కోవిడ్-19, సార్స్, ఎబోలా వంటి వైరస్‌లకు ఒక్కో వైరస్‌కు ఒక్కో టీకా అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఉంది. అయితే భవిష్యత్తులో ఒకే టీకాతో ఒకే వైరస్ కుటుంబానికి చెందిన అనేక వైరస్‌ల నుంచి రక్షణ కల్పించే సాంకేతికత అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందినశాస్త్రవేత్తలు కృత్రిమ మేధస్సు సాయంతో రూపొందించిన కొత్త తరహా వ్యాక్సిన్ సాంకేతికత వైరస్‌ల మొత్తం కుటుంబంపైనే రోగనిరోధక శక్తిని పెంపొందించే సామర్థ్యం కలిగి ఉండే అవకాశాలు ఉన్నాయని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. భవిష్యత్తులో మరో మహమ్మారిని అడ్డుకునే దిశగా ఇది కీలక ముందడుగు అవుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చాలా టీకాలు ఇప్పటికే వ్యాపించిన వైరస్ రకాలను లక్ష్యంగా చేసుకుని తయారవుతాయి.కానీ వైరస్‌లు వేగం గా రూపాంతరం చెందుతుండటంతో, కొన్ని నెలల తర్వాత వ్యాప్తిచెందే కొత్త వేరియంట్‌పై అవి తక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందువల్ల వైరస్‌ను వెంబడిస్తూ కొత్త టీకాలు తయారు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

# జింబాబ్వేపై ఇండియా గ్రాండ్ విక్టరీ..

## ● వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీ



జింబాబ్వేతో హరారే వేదికగా జరిగిన త్రీ–మ్యాచుల టి20 సిరీస్ లోని ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విన్నింగ్ ట్రాక్ ఎక్కింది. యంగ్ బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగి ఇండియాకు ఈజీ విక్టరీ అందించాడు. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన జింబాబ్వే భారత బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులు చేసింది. వెస్లీ మధ్వేరే (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. చిన్ని టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా.. కకేవలం 13.2 ఓవర్లలోనే 3 వికెట్లకు 126 పరుగులు చేసింది. యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (19 బంతుల్లో 50, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తో ఇంటర్నేషనల్ కెరీర్ లో తొలి ఫిఫ్టీ నమోదు చేసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానికి రెండు వికెట్లు దక్కాయి. ఈ గ్రాండ్ విక్టరీతో ఎనిమిది మ్యాచుల తర్వాత ఫైనల్ గా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఖాతాలో ఒక సాలిడ్ విన్ పడింది. 126 రన్స్ ఛేజింగ్ ను ఇండియా పవర్ ఫుల్ గా స్టార్ట్ చేసింది. జింబాబ్వే పేసర్ ముజారబాని ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్ అభిషేక్ శర్మను కేవలం 1 రన్ కే అవుట్ చేసి బిగ్ షాక్ ఇచ్చినప్పటికీ, వైభవ్ సూర్యవంశీ మాత్రం అస్సలు తగ్గలేదు. ఫోర్లు, సిక్సర్ల సునామీ సృష్టిస్తూ కేవలం 18 బంతుల్లోనే విధ్వంసకర హాఫ్ సెంచరీ మార్క్ క్రాస్ చేశాడు. ఈక్రమంలో ఇషాన్ కిషన్ (35) తో రెండో వికెట్ కు 45 పరుగులు జోడించాడు. అయితే ఫిఫ్టీ కంప్లీట్ చేసిన నెక్స్ట్ బాల్ కే వైభవ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత శ్రేయస్ (28 నాటౌట్) చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. తెలుగుస్టార్ తిలక్ వర్మ (6 నాటౌట్) తో కలిసి తను నాటౌట్ గా నిలిచాడు. వైభవ్ టోర్నడో ఇన్నింగ్స్ తో అతను ఔటైనా, ఇండియా విక్టరీ టార్గెట్ కేవలం ఒక ఫార్మాలిటీగా మారిపోయింది. అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బౌలింగ్ ఎంచుకున్న ఇండియా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ డెసిషన్ ను బౌలర్లు పర్ఫెక్ట్ గా జస్టిఫై చేశారు. యంగ్ పేసర్లు మయాంక్ యాదవ్ (2/18), ప్రిన్స్ యాదవ్ (2/19) చెరో టూ వికెట్లు తీసి జింబాబ్వే బ్యాటింగ్ లైనప్ ను డిస్టర్బ్ చేశారు. ఇండియా బౌలర్ల పిన్ పాయింట్ లైన్ అండ్ లెంగ్త్ ధాటికి జింబాబ్వే చిన్న స్కోరు మాత్రమే మాత్రమే చేయగలిగింది. జింబాబ్వేను అతి తక్కువ స్కోరుకే పరిమితం చేయడంతోనే ఇండియా మ్యాచ్ లో కంప్లీట్ ఫేవరెట్ గా నిలిచింది. పవర్ ప్లే లోనే రన్ రేట్ ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లిన వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని చాలా స్పీడ్ గా డిసైడ్ చేసింది. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ తో త్రీ–మ్యాచుల సిరీస్ లో ఇండియా 1–0 తో లీడ్ సాధించింది. రెండో టీ20 శనివారం ఇదే వేదికపై జరుగుతుంది.

# మళ్లీ ఇంగ్లాండ్‌లోనే ఫైనల్




## ● ఫైనల్ మ్యాచ్ తేదీ వేదికను ప్రకటించిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2027 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఫైనల్ మ్యాచ్ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ మ్యాచ్ వచ్చే ఏడాది జూన్ 09 నుంచి 13 దాకా జరగనున్నట్లు ప్రకటించింది. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌ను ఈసారి కూడా ఇంగ్లాండ్‌లోనే నిర్వహించనున్నారు. ఇంగ్లాండ్‌లోని ఓవల్ స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదిక కానుంది. ప్రస్తుతం (వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్) నాలుగో రౌండ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో వచ్చే ఏడాది ఫైనల్ జరుగుతుందని ప్రకటించింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్ల మధ్య ఈ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ 2027 జూన్ 9 నుంచి 13 దాకా 'ది ఓవల్' మైదానంలో జరుగుతుంది. కాగా, గతంలో 2021, 2023, 2025 ఫైనల్స్ ఇంగ్లాండ్‌లోనే జరిగాయి. ఈసారి కూడా ఫైనల్ మ్యాచ్‌కు ఇంగ్లాండే ఆతిథ్యం ఇవ్వనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ టోర్నీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా, ఏడింటిలో విజయం సాధించి, కేవలం ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో విన్నింగ్ పర్సెంటేజీ 87.50తో కంగారూలు టాప్‌లో కొనసాగుతున్నారు. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ సౌతాఫ్రికా రెండో స్థానంలో ఉంది. ఆ జట్టు ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడగా, మూడింటిలో గెలిచి, ఒక టెస్టులో ఓడింది. సౌతాఫ్రికా పాయింట్ పర్సంటేజ్ ప్రస్తుతం 75.00గా ఉంది. న్యూజిలాండ్ (72.22) మూడో స్థానంలో, బంగ్లాదేశ్ (58.33) నాలుగో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుత డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ ఐదో స్థానంలో ఉంది. ఈ సైకిల్‌లో భారత్ ఇప్పటిదాకా తొమ్మిది మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగింటిలో గెలిచి, మరో నాలుగింటిలో ఓడిపోయింది. ఒక టెస్టు మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. దీంతో 48.15 పాయింట్ పర్సంటేజీతో టీమ్‌ఇండియా ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఈ సైకిల్‌లో భారత్ వచ్చే నెలలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఉంది. డబ్ల్యూటీసీ భాగంలో జరగనున్న ఈ సిరీస్‌లో భారత్ విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో జట్టు పైకి వెళ్లే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఇప్పటినుంచి భారత్ ఆడనున్న ఒక్క టెస్టులోనూ ఓడిపోకుండా ఆడితేనే ఫైనల్‌కు చేరే అవకాశం ఉంటుంది.

## కామన్వెల్త్ గేమ్స్‌లో ఇండియాకు తొలి పతకం !

గ్లాస్గో వేదికగా జరగనున్న కామన్వెల్త్ గేమ్స్ 2026 ప్రారంభోత్సవానికి ముందే భారత్ తన పతకాల వేటను ఘనంగా మొదలుపెట్టింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన స్టార్ బాక్సర్ లవ్లీనా బొర్గోహైన్ , మహిళల 75 కేజీల విభాగంలో నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. దీంతో భారత్‌కు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. ఈ విభాగంలో కేవలం ఐదుగురు బాక్సర్లు మాత్రమే పోటీ పడుతుండటంతో లవ్లీనాకు బై లభించింది. కామన్వెల్త్ గేమ్స్ నిబంధనల ప్రకారం, బాక్సింగ్ సెమీఫైనల్‌లో ఓడిన ఇద్దరు క్రీడాకారులకు కూడా కాంస్య పతకాలు ప్రదానం చేస్తారు. కాబట్టి, రింగ్‌లోకి దిగకముందే లవ్లీనా పతకం సాధించినట్లైంది. ఆమె జులై 31న జరగనున్న సెమీఫైనల్ బౌట్‌లో తలపడనుంది. ఈ పతకంతో లవ్లీనా ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలలో పతకాలు సాధించిన అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. కామన్వెల్త్ గేమ్స్ చరిత్రలో ఆమెకు ఇదే తొలి పతకం కావడం విశేషం. ఈ ఏడాది కామన్వెల్త్ గేమ్స్‌లో క్రీడల సంఖ్యను పదికి కుదించారు. బ్యాడ్మింటన్, హాకీ, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలు లేకపోవడంతో భారత బృందం సంఖ్య 125కి తగ్గింది. అయినప్పటికీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లలో భారత్ మంచి ప్రదర్శన కనబరుస్తుందని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.

# చైనా ఓపెన్‌లో సింధుకు నిరాశ

జపాన్ ఓపెన్ విజయం ఇచ్చిన జోష్‌లో చైనా ఓపెన్ టోర్నమెంట్ బరిలో దిగిన భారత షట్లర్ పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. ఈ టోర్నీ రెండో రౌండ్‌లో సింధు ఓడిపోయింది. గురువారం రౌండ్ ఆఫ్ 16లో చైనీస్ బ్యాడ్మింటన్ ప్లేయర్ చెన్‌ను ఢీ కొట్టిన సింధు పోరాడి ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో 21–16, 20–22, 18–21 తేడాతో సింధును ఓడించిన చెన్ క్వార్టర్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది.అయితే ఈ మ్యాచ్‌ను సింధు ఘనంగా ఆరంభించింది. తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది 21–16 తేడాతో ప్రత్యర్థి చెన్‌పై సింధు నెగ్గింది. ఇక రెండో సెట్‌లో చెన్ పుంజుకుంది. సింధుకు గట్టి పోటీనిస్తూ పోరాడింది. అయినప్పటికీ సింధు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఆమె కూడా ధీటుగా బదులిచ్చింది. దీంతో హోరాహోరీగా సాగింది. అయితే సెట్ ఆఖర్లో 20–22 స్వల్ప తేడాతో సింధుపై చెన్ నెగ్గింది. దీంతో చెరో సెట్ సొంతం చేసుకున్నారు. ఇక ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. ఇక మూడో సెట్‌లో కూడా సింధు గట్టిగా పోరాడింది. కానీ ప్రత్యర్థిపై కాస్త పైచేయి సాధించిన చెన్ ఈ సెట్‌ను 18– 21తో గెలుచుకొని మ్యాచ్‌లో విజయం సాధించింది. దీంతో సింధు ఇంటిబాట పట్టింది.



# సెప్టెంబర్‌లో అఫ్గాన్‌తో ధనాధన్!




## సెప్టెంబర్‌లో అఫ్గాన్‌తో ధనాధన్!

## భారత్‌తో సిరీస్‌కు షెడ్యూల్ ఖరారు

## అఫ్గాన్ స్వదేశీ సిరీస్‌కు న్యూఢిల్లీ ఆతిథ్యం

న్యూఢిల్లీ : ఇటీవల స్వదేశంలో అఫ్గనిస్తాన్‌తో ఓ టెస్టు, మూడు వన్డేల సిరీస్ ఆడిన టీమ్ ఇండియా... ఈ ఏడాది సెప్టెంబర్‌లో అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్‌లో తలపడనుంది. అఫ్గనిస్తాన్ గతంలో భారత్ వేదికగా (లక్నో, డెహ్రాడూన్, గ్రేటర్ నోయిడా) స్వదేశీ సిరీస్‌లు ఆడినా, భారత్‌తో పోటీపడలేదు. అఫ్గనిస్తాన్ స్వదేశీ సిరీస్‌కు న్యూఢిల్లీ ఆతిథ్యం ఇవ్వనుండగా.. తొలిసారి భారత్ విదేశీ సిరీస్‌ను స్వదేశంలో ఆడనుంది. సెప్టెంబర్ 13, 15, 17న ఫిరోజ్ షా కోట్ల స్టేడియంలో మూడు టీ20లను షెడ్యూల్ చేశారు. అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించలేదు. శ్రీలంకతో టెస్టు సిరీస్ ఆగస్టు 27న ముగియనుండగా.. జపాన్‌లో ఆసియా క్రీడలు సెప్టెంబర్ 24 నుంచి ఆరంభం కానున్నాయి. ఈ విరామంలో అఫ్గనిస్తాన్‌తో భారత్ టీ20 సిరీస్‌లో తలపడనుందని సమాచారం.

# 'విద్యార్థుల కష్టానికి ప్రతిఫలం దక్కాలి'.. వైరలవుతున్న సచిన్ పోస్ట్..!




నీట్ పేపర్ లీకేజీపై జవాబుదారీతనం కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులకు క్రికెట్ దిగ్గజం సచిన్ లటెండూల్కర్ మద్దతు తెలిపాడు. విద్యా వ్యవస్థలో ప్రక్షాళన కోరుతూ జంతర్ మంతర్ వద్ద నిరసన చేపడుతున్న వారికి న్యాయం చేయాలని సూచిస్తూ ఎక్స్‌లో సచిన్ సుదీర్ఘ పోస్ట్ పెట్టాడు. కష్టపడి చదివే విద్యార్థులకు తగిన ప్రతిఫలం లభించే సంస్కృతిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మాస్టర్ బ్లాస్టర్ పేర్కొన్నాడు. తన ఆటతో కోట్లాదిమంది మనసులు గెలుచుకున్న సచిన్.. కేంద్రానికి సూచనలు చేస్తూ పెట్టిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరలవుతోంది. పోలీసుల లాఠీలకు ఎదురొడ్డి మరీ జంతర్ మంతర్ వద్ద నిరసనలు తెలుపుతున్న విద్యార్థిలోకానికి మద్దతు వెల్లువెత్తుతోంది. తాజాగా క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ విద్యార్థులకు న్యాయం చేయాలని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. స్టూడెంట్స్ తమ కష్టానికి ప్రతిఫలం దక్కనప్పుడు నిరాశకు లోనవుతారు. అప్పుడు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది అని సచిన్ తెలిపాడు. ఈ సందర్భంగా ప్రొఫెసరైన తన తండ్రిని గుర్తు చేసుకున్నాడు క్రికెట్ గాడ్.

# బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని కూడా ఆమె తెలిపారు. తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.

## విశ్వనాథం అండ్ సన్స్ నుంచి కొత్త లుక్ విడుదల




కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ అభిమాన వర్గం ఉంది. ఇటీవల విడుదలైన 'వీరభద్రుడు' సినిమాతో మాస్ హిట్ అందుకున్న ఆయన, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన కొత్త పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా బ్రౌన్ కలర్ సూట్‌లో సూర్య కనిపించిన స్టైలిష్ లుక్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత సూర్యను ఇలాంటి క్లాస్, వింటేజ్ స్టైల్‌లో చూడటం ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ పోస్టర్లతో సినిమాపై మరింత హైప్ పెంచిన మేకర్స్ మరో సర్‌ప్రైజ్ కూడా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో, ఈ కొత్త పాటపై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలను కలగలిపిన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సూర్యను కొత్త కోణంలో చూపించే ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సూర్య బర్త్‌డే పోస్టర్లు ట్రెండింగ్‌లో ఉండగా, సాయంత్రం విడుదల కానున్న రెండో సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## టాక్సిస్ ..భిన్నమైన కథాంశంతో రూపొందించిన చిత్రం



కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, 'టాక్సిక్' ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రాజకీయ ఎంట్రీ ఆధారంగా జననాయగన్





తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించుకుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు? విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా? లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి? ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన 'భగవంత్ కేసరి' స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కికి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా 'భగవంత్ కేసరి' సినిమానే గుర్తొస్తుంది. విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ది చేకూర్చే విషయాలు సినిమాలో అడుగడుగునా కనిపిస్తాయి. ఓ సన్నివేశంలో తమ్ముడూ... అంటూ విజయ్ చేతికి చెర్నాకోల అందిస్తారు ఎంజీఆర్. శత్రువుల భరతం పట్టు అన్నట్టుగా! అవన్నీ విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కార్యకర్తలకూ, ఆయన అభిమానులకూ నచ్చే విషయాలే. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ నేపథ్యంలో తెలుగులో రూపొందించిన సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం. అయితే 'జన నాయకుడు'లో ఆ సన్నివేశాలు అంత ప్రభావం చూపించవు. విజ్జి పాత్రలో చోటు చేసుకునే మార్పు మాత్రం తెలుగుకు దీటుగానే తమిళంలో రూపొందింది. డ్యాన్సులతోనూ, పంచ్ డైలాగులతోనూ, మేనరిజమ్స్‌తోనూ విజయ్ అదరగొట్టారు. ముఖ్యంగా కచ్చేరీ పాటలో ఆయన వేసిన స్టెప్‌లు అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. విజ్జి పాత్రలో మమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.

## రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.





## 'చెన్నై లవ్ స్టోరీ'కి భారీ క్రేజ్..
## హాట్ కేకుల్లా అమ్ముడైన ప్రీమియర్ టికెట్లు

యువతరం కథానాయకుడు కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. రేపు జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాకు ఒకరోజు ముందుగా ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు అన్ని ప్రధాన కేంద్రాల్లో టికెట్లు పూర్తిగా అమ్ముడై, షోలు హౌస్‌ఫుల్ అయ్యాయి. ప్రేక్షకుల నుంచి వస్తున్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పలు థియేటర్ల యాజమాన్యాలు అదనపు స్క్రీన్లను జోడిస్తున్నాయి. హైదరాబాద్‌లోని ప్రసాద్స్, ఏఎంబీ సినిమాస్, పీవీఆర్ వంటి ప్రముఖ మల్టీప్లెక్సులతో పాటు విజయవాడ, వైజాగ్, కాకినాడ, రాజమండ్రి వంటి నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సోషల్ మీడియాలో చిత్ర బృందం ఈ విషయాన్ని ప్రకటిస్తూ, షోలు సోల్డ్ అవుట్ అయినట్లు వెల్లడించింది. గతంలో కొన్ని చిత్రాలకు ఫలించిన పెయిడ్ ప్రీమియర్ల వ్యూహం, 'చెన్నై లవ్ స్టోరీ' విషయంలోనూ భారీ విజయాన్ని అందుకుంది. ఈ అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే, రేపు విడుదల కానున్న ఈ చిత్రానికి ఘనమైన ఓపెనింగ్స్ ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం మీద, విడుదలకు ముందే హౌస్‌ఫుల్ బోర్డులతో ఈ సినిమా ప్రేక్షకులలో భారీ అంచనాలను నెలకొల్పింది. ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాకు రవి నంబూరి దర్శకత్వం వహించారు. మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఎస్.కె.ఎన్, సాయి రాజేష్ నిర్మించగా, ధీరజ్ మొగిలినేని సహ నిర్మాతగా వ్యవహరించారు. కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలను దర్శకుడు రవి నంబూరితో కలిసి నిర్మాత సాయి రాజేష్ పంచుకోవడం విశేషం. 'బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సాయి రాజేష్ అందిస్తున్న కథ కావడంతో 'చెన్నై లవ్ స్టోరీ'పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి. కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఈ ప్రేమకథ ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com